

16వ పేజీలో...

## 'భూమాత'కు ముందే పూర్తి నివేదికలు సమర్పించాలి

- మాడ్యూల్‌లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 08, జనవరి 2025 | 16 పేజీలు




## ఈ కార్ రేస్ కేసులో..

# ఏ2గా కలెక్టర్ అరవింద్ కుమార్

హెచ్ఎండిఏ నుంచి 55 కోట్లు నిధుల మళ్లింపు

ఏసిబి ఈడి విచారణ

8లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఫార్ములా-ఈ కార్ రేసులో రెండవ ముద్దాయిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చు బిగుస్తుంది. ఈయన ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా కూడా పనిచేయడంతో ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లోను సామాన్య ప్రజానికంలోనూ చర్చనీయాంశ మవుతోంది. 2002 నుంచి 2004 వరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆయన ప్రతి విషయంలో వివాదస్పదుడుగా వ్యవహరించేవారు. ఆయన వ్యవహార శైలి ఆయన తీసుకున్న నిర్ణయాలు వివాదస్పదంగా ఉండేవి. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నేతలతో అంటగాకడం వారికి నేతల మాటలను లక్ష్మణరేఖగా భావించి పనిచేసేవారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.



# పెదవాగుని నిలబెట్టాలి

పేట సుందరీకరణకు పెద్దపీట

పెండింగ్ సమస్యల పరిష్కారానికి మరో అడుగు

జారె నేతృత్వంలో పొంగులేటిని కలిసిన డెలిగేట్స్

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఏభైఏళ్ళపాటు వేలాది కుటుంబాలకు అన్నంపెట్టిన పెదవాగుప్రాజెక్ట్ పునరుద్ధరణ అనివార్యమని., అందుకు అవసరమైన సమస్త మంజూరీలూ ఇప్పించి ఆదుకోవాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె.ఆదినారాయణ, రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అనేక ప్రజాహిత సమస్యల పరిష్కారాన్ని కాంక్షిస్తూ ఎంఎల్ఏ నేతృత్వంలో మంగళవారం ఒక డెలిగేట్ హైద్రాబాద్‌లో రెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రం అందించింది. ఈ సందర్భంగా ఆదినారాయణ ప్రభాతవార్తతో

## అడవులు, చెరువులను..

# రక్షించుకుందాం

ఇండియా టూరిజం మ్యాప్‌లో ఎర్రుపాలెం మండలాన్ని నిలబెడదాం

ప్రకృతిపరంగా ఆహ్లాదకరంగా ఉన్న మండలాన్ని టూరిజం పరిశ్రమగా అభివృద్ధి చేస్తాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం, జనవరి 7, ప్రభాతవార్త:

ఇండియా టూరిజం మ్యాప్‌లో ఎర్రుపాలెం మండలాన్ని నిలబెడుదామని, అడవులను, చెరువులను రక్షించుకుందాం అవే ఎర్రుపాలెం మండలానికి ఆస్తి అని, ప్రకృతిపరంగా ఆహ్లాదకరంగా ఉన్న ఎర్రుపాలెం మండలాన్ని టూరిజం పరిశ్రమగా అభివృద్ధి చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా టూరిజం మ్యాప్‌లో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండల అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం

2వ పేజీలో..



2వ పేజీలో...



## సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

16వ పేజీలో...

ఖమ్మం జనవరి 7, ప్రభాత వార్త:

సీతారామ ఎత్తి పోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు

# అడవులు, చెరువులను రక్షించుకుందాం

(మొదటి పేజీ తరువాయి..)

తయారుచేశామన్నారు. అటవీశాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అడవులను ధ్వంసం చేయకుండా దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజీని అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగుతుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగవుతుందన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని పేర్కొన్నారు. ఆరునెలల్లో అటవీ పార్కు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలన్నారు. బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ నాగార్జున్‌సాగర్ నుంచి లింకు చేసి అక్కడ ఎప్పుడూ నీళ్లు ఉండేవిధంగా కాటేజ్, పార్కు, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని పేర్కొన్నారు.



గతంలో తాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని ప్రస్తుతం ఆస్థలం పార్కు పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్‌రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని తెలిపారు. జమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని ఇక్కడ అధికంగా మనకు ప్రకృతిపరంగా అందమైన గుట్టలు, అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని దీనివలన ఉద్యోగాలు, సంపద వస్తాయని తెలిపారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిథులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సరంక్షించుకోవాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సర్వే జరుగుతుందని, లబ్ధిదారుల జాబితాను తయారుచేస్తున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా జమలాపురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ద వహించారన్నారు. పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి చాలారోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు ఐదువేల మంది ప్రజలు వెలుగుమట్ల అర్బన్ పార్కుకు వచ్చి సరదాగా గడుపుతున్నారని తెలిపారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి మెలిసి అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీమా నాయక్ మాట్లాడుతూ అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్కు కార్యాచరణ తయారుచేయటం జరిగిందని తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్కు ఉండేవిధంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ద విక్రమ్‌సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్‌డీవో మంజుల, మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెదవాగుని నిలబెట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఫోన్‌లో మాట్లాడుతూ.,దివంగత డైనమిక్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఎంతో ముందుచూపుతో పెదవాగుమీద ఆనాడు రిజర్వాయర్ నిర్మించారని, ఐదు దశాబ్దాల సేవలానంతరం పోయిన ఏడాది జూలైలో సంభవించిన వరదలకు ఈ అపురూప కట్టడం పూర్తిగా చెదిరిపోయిన నేపథ్యాన్ని తలచుకుని ఎంఎల్‌ఏ మనస్తాపం చెందారు. ఎలాగైనా సరే పూర్వవైభవాన్ని తెచ్చిపెట్టడానికి తాను శాయశక్తులా శ్రమిస్తానన్నారు. కాకపోతే ప్రాజెక్ట్‌ని పూర్తిస్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణా-ఆంధ్రప్రదేశ్ రెండు ప్రభుత్వాలూ కలిసికట్టుగా దృష్టి పెట్టాల్సిన అనివార్య పరిస్థితుల కారణంగా కొన్ని సాంకేతిక అవాంతరాలు ఏర్పడుతున్నాయని జారె పునరుద్ఘటించారు. ముఖ్యమంత్రుల స్థాయిలో నిర్ణయాలు తీసుకుని తదనుగుణమైన శాంక్షన్లు పొందవలసి ఉన్న కారణంగా,



మంత్రి పొంగులేటికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశామన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ రాబోయే సీజన్‌కల్లా రైతుకి దీన్నుంచి సాగునీరు అందాలని ఆయన కోరుకున్నారు. అదేవిధంగా వెంగళరాయసాగర్ మరమ్మతులమీద కూడా దృష్టిపెడుతున్నామని వివరించారు. మరో ప్రధాన అంశం నియోజకవర్గ ప్రధాన స్థానం అశ్వారావుపేట సుందరీకరణ అన్నారు. ఇప్పటికే ఖమ్మం-రాజమండ్రి, అశ్వారావుపేట-భద్రాచలం మార్గాల్లో సెంట్రల్ లైటింగ్, డ్రెయిన్ పనులు శరవేగంతా నడుస్తున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిపై ఇటు పేరాయగూడెం నుంచి అటు కాకతీయ గేటు వరకూ డ్రెయిన్‌తోపాటు డివైడర్ కూడా పడిందని, ఈ మార్గంలో తుదిమెరుగులకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అలానే భద్రాచలం రోడ్‌లో విద్యుత్ లైన్ల మార్పిడి పూర్తయితేనే తప్ప, పూర్తిస్థాయిలో వర్క్ చేతికి అందదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు దశలోనే చోటుచేసుకున్న సాంకేతిక విఘ్నాలు ఇప్పుడు తలనొప్పులు తెస్తున్నాయని, ఎలక్ట్రికల్ లైన్లు మారిస్తేనే తప్ప, రహదారి విస్తరణ సాధ్యం కాదనే అంశాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని ఆదినారాయణ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని అసలు తొలి మంజూరులోనే విస్మరించడం వల్ల, ఇప్పుడు తాము ఈ బడ్జెట్‌ని కూడా తెచ్చుకుని లైన్లు మార్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇందుకోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నామని, త్వరలోనే అన్ని సమస్యలూ తీరిపోయి, అశ్వారావుపేట సుందరీకరణ పూర్తవుతుందన్నారు. దీనికి సంబంధించి కూడా పొంగులేటితో మాట్లాడామని వెల్లడించారు. అలానే నియోజక హెడ్‌క్వార్టర్‌లో పోలీస్‌స్టేషన్ భవన బదిలీ, అన్నివసతులతో రైతుబజార్, మున్సిపాలిటీ భవన నిర్మాణంతో పాటు, అధునాతన హంగులతో ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ వంటి వాటిపైనా మంత్రితో సంప్రదించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే విధంగా నియోజకవర్గంలోని చండ్రుగొండ, ముల్కలపల్లి, దమ్మపేట, అన్నపరెడ్డిపల్లి, మండలాలకు సంబంధించిన ప్రధాన ప్రజావసారాలమీదా చర్చలు జరపగా, పొంగులేటి అన్నింటికీ సానుకూలంగా స్పందించారని, ఆయా శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించినందుకు ధన్యవాదాలర్పించారు. ఈ బృందంలో సీనియర్ రాజకీయనాయకులు రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, జూపల్లి.రమేష్, బత్తుల అంజి, పర్సా వెంకట్, రాధయ్య, చెన్నారెడ్డి లు పాల్గొన్నారు.

# సుందర భద్రగిరి

**-గోదావరి చెంత ప్రకృతి సోయగాలు**

**-కరకట్ట వెంబడి విడిది గృహాల ఏర్పాట్లు పూర్తి**

**-భక్తులు పరువశించేలా ... గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ..**

**-ఈ యేడు ప్రత్యేక శోభను సంతరించుకోనున్న భద్రాద్రి పుణ్యక్షేత్రం**

**-ముక్కోటి ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ మార్క్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ప్రకృతి పారవశ్యం ...! కనుచూపే మేరలో ఎటుచూసినా పచ్చని పర్యావరణం ...! మనస్సులో ఎంతో ఉత్కంఠను రేకెత్తించే గోదావరి హోరు ...! రమణీయతతో... ఆత్మీయతతో ... ఆధ్యాత్మికతతో ... ఆహ్లాదంగా ... ఆనందంగా భక్తులు,పర్యాటకులు గడిపేందుకు భద్రాచలం గోదావరి నది తీరం సుందరంగా ముస్తాబైంది...! పక్క భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నుంచి వేదమంత్రాలు తన్మయత్వంతో పులకరింప జేస్తుండగా ... మరో పక్క చూపును ఆకట్టుకునేలా వెలుగులు వెదజిమ్ముతున్న గోదావరి వంతెన కనపడుతుండగా ... మధ్యలో గోదావరి నుంచి వచ్చి పలకరించే చిరుగాలుల మధ్య భక్తులు బస చేయనున్నారు..! ఇందుకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ రూపొందించారు. అనుకున్నదే తడువుగా గోదావరి నదీ తీరం వద్ద గూడారాలను సైతం ఏర్పాటు



చేశారు. గూడారాలలో గడిపే వారికి గిరిజనుల ఆచార సాంప్రదాయాలు తెలిసేలా, వారి వంటలను రుచి చూసేలా స్టాల్స్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఈ సారి ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ తన మార్క్ చూపించనున్నారు. దీంతో భద్రాద్రికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు భద్రాద్రి రావడానికి తీవ్ర ఉత్సాహం నింపుతుంది.

**-కరకట్ట వెంబడి విడిది గృహాల ఏర్పాట్లు పూర్తి**

భద్రాచలం గోదావరి కరకట్ట వెండి ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రత్యేక గూడారాలతో కూడిన క్యాంప్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ క్యాంపుల చుట్టూ గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా వెదురు కర్రలతో పెన్సింగ్ ఏర్పాటు చేశారు. రాత్రి వేళ వెలుగు కోసం సోలార్ లైటింగ్ సౌకర్యాన్ని సైతం సిద్ధం చేశారు. భక్తులు తమ అనుభూతులను మర్చి పోకుండా తమ చరవాణిలో బంధించేందుకు సెల్ఫీ పాయింట్‌ను సైతం ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. వెదురు పందికి కింద కామన్ కిచెన్ ఏర్పాటు చేసిన స్థానిక గిరిజన మహిళలతో వంటకాలు తయారు చేయించి భక్తులకు అందుబాటులోకి తేనున్నారు. తేనే, కరక్కాయ పొడి, గిరిజనుల పాతకాలపు నగలు, వెదురు, వస్తువులు, కుమ్మరి, కమ్మరి వస్తువులు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ మహిళలకు సంబంధించిన స్టాల్స్‌ను సైతం ఏర్పాటు చేశారు. పర్యాటకులకు పది మరుగుదొడ్లు, స్నానపు గదులను సైతం చెక్కలు, రేకులతో ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ముక్కోటికు వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఆధ్యాత్మిక అనుభూతి కలగడంతో పాటు స్థానిక సంస్కృతి, ఆహారపు అలవాట్లును పరిచయం చేసే అవకాశం కలగనుంది. ఈ సందర్భంగా పూర్తి అయిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మంగళవారం సాయంత్రం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... ఈ సంవత్సరం భక్తులకు కనువిందు చేయడానికి ఈ జిల్లా యొక్క చరిత్ర తెలియజేయడానికి ఏరు(రివర్)ఫెస్టివల్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, ఈ ఫెస్టివల్ లో గిరిజన ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాకృతులు మరియు వంటకాలు, సాంప్రదాయాలకు సంబంధించిన పాతకాలపు ఆభరణాలు, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన కళలకు సంబంధించిన కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, 8, 9, 10వ తేదీలలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర పాఠశాలకు సంబంధించిన విద్యార్థులచే ప్రత్యేక కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే పర్యాటక దర్శనీయ స్థలాలు గుర్తించి పర్యాటకులు విడిది చేయడానికి కరకట్ట పక్కన విడిది గృహాలు ఏర్పాటు చేశామని, పర్యాటకులు ఇక్కడ బస చేసి మరుసటి రోజు బొజ్జిగుప్ప, కిన్నెరసాని, బెండలపాడు, ఐటీడీఏ లోని గిరిజనులకు సంబంధించిన మ్యూజియం సందర్శించి వెళ్లడానికి ప్రత్యేక ప్యాకేజీ కింద అందరికీ సరసమైన ధరలు రూ.6000లుగా నిర్ణయించి ఈ యొక్క గ్రామాలు పర్యాటకులు సందర్శించే విధంగా వెసులుబాటు కల్పించామని అన్నారు. విడిదీ కేంద్రంలో బస చేసే వారికి గిరిజన వంటకాలు మహిళా సమైక్యల ద్వారా ఏర్పాట్లు చేశామని, భక్తులు తప్పకుండా ఈ యొక్క ప్రదేశాలను సందర్శించి గిరిజన కల్చర్ కు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకొని తిరిగి మీ గ్రామాలకు వెళ్లాలని ఆయన అన్నారు. కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవ అభినందనీయమని దీంతో మా సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు, వ్యవహార శైలీ, జీవన విధానం ప్రపంచానికి తెలిసేలా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆది వాసీ, గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హెడ్‌కానిస్టేబుల్ ప్రతిభ

## - అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 7 - ప్రభాతవార్త:

11వ తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పతకాలను సాధించిన ఏఆర్ హెడ్కానిస్టేబుల్ వీరభద్రంను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 4,5 తారీఖులలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ఒక బంగారు, రెండు వెండి పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరభద్రంను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సన్మానించారు. 50-55 సంవత్సరాల వయసు కలిగి 5 కిలో మీటర్లు,1500 మీటర్స్,400 మీటర్స్ పరుగు పందెం విభాగాలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం 1500 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని, 5 కిలో మీటర్లు, 400 మీటర్ల విభాగాలలో వెండి పథకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ 50 సంవత్సరాల వయసు పైబడి కూడా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన వీరభద్రం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు తమ శారీరక సామర్థ్యాన్ని చాటుకునే విధంగా కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలని తెలిపారు. త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మరిన్ని పథకాలు సాధించి తనకు, పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం వీరభద్రం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.






# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :



నేలకొండపల్లి గ్రామం నందు మంగళవారం కొత్త బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామంకు చెందిన ఒక వ్యక్తి తన కారును రోడ్డు పైన యూటర్న్ చేస్తుండగా ఖమ్మం నుంచి కోదాడ వైపుకు మోటారు బైక్ పై నాగేశ్వరరావు, ముక్కిరాల ఉపేందర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వారిద్దరికి తీవ్రంగా గాయలైనాయి. గాయపడిన వారిద్దరిని వైద్యం నిమిత్తం108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ కు తరలించారు.

# రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం

చంద్రుగొండ ప్రభాతవార్త

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ పి శివరామకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలిమెంట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని దీని ద్వారా వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతే వట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలు పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎట్టి పరిస్థితుల్లో కూడా చేయ్యోద్దన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోరాదన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్సు సి బుక్కు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆటోల్లో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తుల సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండలాలలో గంజాయి రవాణా, విక్రయదారులు, తాగే వారి పేర్లు తమకు చెప్పినట్లయితే చెప్పినవారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ హైమద్ మియా, రాంబాబు, డబ్ల్యూ పిసి దుర్గ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

## మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్

వైరా, జనవరి07,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాల సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో రోడ్‌సేఫ్టీపై విద్యార్థులకు వైరా మోటార్ వెహికిల్ ఇన్స్ పెక్టర్ వరప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వాహనదారుడు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెంట్, కారు ఇతర ఫోర్ వీలర్ వాహనాలు తోలేటప్పుడు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలవద్దని, మేజర్లు మాత్రమే వాహనాలు తోలాలని, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపకుండా ఉండాలని, ఇది ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ మోటార్ వెహికిల్ ఇన్స్ పెక్టర్ రవిచంద్ర, మోటార్ వెహికిల్ కార్యాలయం సిబ్బంది కార్తీక్ విద్యాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో టియుడబ్ల్యూజె, ఐజెయు ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూల పరిస్థితులు

## ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ

వైరా, జనవరి07,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఫిబ్రవరి నెలలో టియుడబ్ల్యూజె, ఐజెయు ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు ఆ సంఘం జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా మంగళవారం వైరాలో జరిగిన సన్నాహక సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కారం చేసేందుకు పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని టియుడబ్ల్యూజె, ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ అన్నారు. జర్నలిస్టులు ఎదురొనకంటున్న ప్రధాన సమస్యలు హెల్త్‌కార్డులు, ఇళ్ళ స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు వంటి సమస్యలు పరిష్కారం కోసం తమ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్‌తో కలిసి ముఖ్యమంత్రితో, ఇతర మంత్రులతోను మాట్లాడాయని అన్నారు. హెల్త్‌కార్డుల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వలన కొన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీలకు కేటాయించిన స్థలాలు కూడా పంపిణీ కాకుండా ఆగాయన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. ఖమ్మం జిల్లా ఐజెయు మహాసభలు వైరాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు వైరా జర్నలిస్టులు ముందుకు రావడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాసభల నిర్వహణకు ఏ విధంగా కార్యచరణ తయారు చేసుకోవాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలను ఆయన వైరా జర్నలిస్టులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరాలో జిల్లా మహాసభల నిర్వహణకు జిల్లా కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ నిర్దేశకత్వంలో ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా మహాసభలు కూడా ఆయన నిరేశకత్వంలో విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, ఎం.బాబురావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ప్రసంగించగా ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాల్, జనార్ధనాచారి, కళ్యాణ్, వైరా జర్నలిస్టులు నూతకాని శ్రీకాంత్, గద్వాల రవీందర్, షేక్ అతావుల్లా, హరిబాబు,లక్ష్మణాచారి, సామినేని శ్రీనివాసరావు, మురళి, ప్రశాంత్, ఎం.శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు తీసుకొని తొలిసారిగా వైరా వచ్చి రామనారాయణను వైరా డివిజన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లును సత్కరించారు.





వార్త VAARTHA CLASSIFIEDS

TO RENT

★ Tolet for office, Ground floor 2 BHK with Parking, Rapathi Nagar 2, Khammam. Rent: ₹15k/ Month. Contact: 8801838686. (Ro.No.37593)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# బలరామవతారంలో అభయమిచ్చిన రామయ్య

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు శ్రీకృష్ణావతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల్లోని 8వ అవతారమైన బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలన నిర్వహించి వేదపండితులు వేదవిన్నపాలను సమర్పించారు. అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన అధికారులు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి



వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్నీ కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు శ్రీరామవతార విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ... "శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీబలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగులికా గ్రహాల బాధలు తొలగిపోతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. అదేవిధంగా సాయంత్రం మిథిలాస్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**-నేడు శ్రీకృష్ణావతారంలో స్వామి వారి దర్శనం :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో 9వ అవతారమైన శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని వేదపండితుల ఉవాచ.

## బలరామవతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో మంగళవారం శ్రీసీతారామచంద్రస్వామి వారు బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. "శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీబలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగులికా గ్రహాల బాధలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బలరామవతారంలో ఉన్న స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేదమంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లార్టి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషనరీ సామాగ్రి సరఫరా చేసేందుకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు మరియు వసతగృహాలలోని పదవ తరగతి విద్యార్థు లకు కావలసినటువంటి స్టేషనరీ పేపర్, ఎగ్జామ్ ప్యాడ్, మ్యాప్ పాయింటింగ్ బుక్, మెటల్ స్కేల్, అప్సర పెన్సిల్, బ్లూ మరియు బ్లాక్ పెన్నులు, లాంగ్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, టైం వెల్ చేతి గడియారాలు సరఫరా నిమిత్తం షీల్డ్ షార్ట్ టెండర్ కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి టెండర్ నందు పాన్ కార్డు, టిన్ కార్డ్ నంబర్లు, బ్యాంక్ ఖాతా మరియు అన్ని అర్హతలు కలిగిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వారు టెండర్ లో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల టెండర్దారులు ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయము నుండి తేదీ 8 జనవరి 2025 నుండి 10 జనవరి 2025 వరకు మధ్యాహ్నం మూడు గంటల వరకు టెండర్ షెడ్యూలు ఫారం పొందవచ్చునని, టెండర్ షెడ్యూల్ ధర రూ.2000ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటిడిఏ భద్రాచలం గారి పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందవచ్చునని, ధరావతు సొమ్ము రూ.లక్ష డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ షెడ్యూల్ తో పాటుగా టెండర్ బాక్స్ నందు సమర్పించవలెనని, పూర్తిచేసిన టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ 10 జనవరి 2025 మధ్యాహ్నం 3 గంటలలోపు ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం టెండర్ బాక్స్ నందు సమర్పించవలెను, తేదీ 10 జనవరి 25 నాడు సాయంత్రం నాలుగు గంటలకు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ హాజరై టెండర్దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, టెండర్దారులు తప్పనిసరిగా శాంపిల్స్ తీసుకొని రావాలని ఆయన కోరారు.

## ఎంఎస్ఎంఈ పథకం కింద మంజూరైన రుణాలు అందజేత

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన మహిళలు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనోపాధి పొందటానికి ఎంఎస్ఎంఈ పథకం క్రింద సబ్సిడీ ద్వారా రుణాలు పొంది పరిశ్రమలు నడుపుకుంటూ కొన్ని కారణాల వలన ఆగిపోయిన పరిశ్రమలను తిరిగి ప్రారంభించి సక్రమంగా నడుపుకోవడానికి ఐటీడీఏ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు న్యూట్రిమిక్స్ యూనిట్ భద్రాచలం, చిక్కి యూనిట్ లక్ష్మీనగరం, దాల్ మిల్ యూనిట్ తుమ్మల చెరువులో నడుపుకుంటున్న గిరిజన మహిళ పరిశ్రమలు నడుపుకొని జీవనోపాధి పొందటానికి యూనిట్‌కి రూ.5 లక్షల చొప్పున 3 యూనిట్లకు కలిపి రూ.15 లక్షలు మహిళలకు అందించి, వారికి మార్కెటింగ్ సౌకర్యం, ముడి సరుకులు కొనుగోలు చేయడానికి వెసులుబాటు కల్పించి, మహిళలు పరిశ్రమలు నడుపుకొని ప్రతి నెల తీసుకున్న పైకము ఐటిడిఏకు చెల్లించాలని ఆయన మహిళలకు తెలిపారు. మహిళలందరూ ఐకమత్యంగా ఉండి తిరిగి ప్రారంభించుకున్న చిన్నతరహా పరిశ్రమను సక్రమంగా నడుపుకొని లాభాల బాటలో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కరీం, జేడీఎం హరికృష్ణ మరియు యూనిట్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈవో రమాదేవి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని స్థానిక బాలికోన్నత పాఠశాల నందు మండల విద్యాధికారి తోటమల్ల రమ చేతులమీదుగా జిల్లా వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ పక్షాన మండలంలో గల అన్ని విద్యాసంస్థలకు వాల్ క్యాలెండర్లు స్టిక్కర్ క్యాలెండర్లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల కార్యదర్శి పుష్పలత, బసవరత్నం, మమత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మంగళవారం చర్ల మండల తాసిల్దారు వినతి పత్రం సమర్పించారు. ఊడుగుల సారోని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు ఇస్తానని ప్రకటన చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పని పూర్తి అయినటువంటి వాళ్లకు మాత్రమే రూ.12 వేలు ఇస్తామని చెప్పడం జరిగిందని, ప్రతి నిరుపేదకు భూమిలేని పేదలకు బడుగు బలహీన ప్రజలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా పారదర్శకంగా ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి అర్హులైనటువంటి నిరుపేద కార్మికులను గుర్తించి అటువంటి వారికే ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రేషన్ కార్డు లేనటువంటి వాళ్లకు నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల పార్టీ సభ్యులు కారం నరేష్, పొడుపు గంటి సమ్మక్క,చిప్పనపల్లి నాగేశ్వరరావు, సోంపల్లి కృపవరం, వంకాయల బాబు, ఛత్రపల్లి బాబు, గద్దల శ్రీను, బుటారి నాగరత్నం, సోయం చిలకమ్మా, వరదల వరలక్ష్మీ, పాల్గొన్నారు.

## ఆదివాసీ గణాచారుల సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామంలో ఆదివాసీల గణాచారణ ధర్మసంరక్షణ సమితి భద్రాచలం ఏరియా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. కాటాయిగూడెం గ్రామానికి చెందిన సోడి మధు (బన్ను) అధ్యక్షతన కాటాయిగూడెం గ్రామంలో ఉన్న సమ్మక్క, సారలమ్మల, నాగులమ్మ ఆలయ ప్రాంగణంలో గణాచారులు (దేవరబాలలు) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దుమ్ముగూడెం, చర్ల, ఎటపాక, భద్రాచలం, కూనవరం, చింతూర్, వీ.ఆర్.పురం మండలాల నుంచి పలువురు గణాచారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ చైర్మన్ హరియం లచ్చుపటేల్, మేడారం దేవాలయ పూజారులు పాల్గొన్నారు. ధర్మసంరక్షణ కోసం పలువురు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నాగుల శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సోడె చిరంజీవి, ఆదివాసీ తలపతుల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాయిజానికి బిజెపి బెదరదు



లక్ష్మీదేవిపల్లి, జనవరి 7 - (ప్రభాతవార్త):
కాంగ్రెస్ గూండాయిజానికి బీజేపీ బెదరదని బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు బానోత్ గాంధీ ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి కార్య కర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇలాంటి గూండాయిజం వలన బీజేపీ కార్యకర్తలకు భయం కలిగించదని తెలిపారు. ఈ అవమానకర చర్యకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భావి తరాలకు ఆదర్శం ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

లక్ష్మీదేవిపల్లి, జనవరి 7 - (ప్రభాతవార్త):



చిన్నతనం నుంచే మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ భావి తరాలకు ఆదర్శమని మంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు అన్నారు. గత 2 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్‌తో కలిసి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... చిన్న వయసులోనే మొక్కలు నాటడం అభినందనీయమని ప్రస్తుతం మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుండి వచ్చే పొగ వలన కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి రక్షణ అని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి ఆరోగ్యవంతమైన సమాజమని అవి చెట్ల పెంపకం వలనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ సీతారాములు, ఓబీసీ టౌన్ అధ్యక్షులు జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, వీరబాబు, సాగర్, బొబ్బల గణేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త' కథనాలు బాగున్నాయి...

### - క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్‌బీ సీఐ నాగరాజు



కొత్తగూడెం క్రైం, జనవరి 7 - (ప్రభాతవార్త):
వార్త పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, ప్రస్తుతం సమాజంలో వార్తా పత్రిక కథనాలు సంచలనం సృష్టిస్తున్నాయని, ఎస్బీ సీఐ నాగరాజు అన్నారు. వార్తా దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్తా యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్సైలు కార్తీక్, కేశవరావు, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ టౌన్ రిపోర్టర్ వలీ పాల్గొన్నారు.

## ఎన్ఎండీసీ కర్మాగారంలోని కాంట్రాక్టు కార్మికులకు కనీస పనిదినాలు ఇవ్వాలి



పాల్వంచ టౌన్, జనవరి 7 - (ప్రభాతవార్త):
పాల్వంచలోని ఎన్ఎండీసీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస పనిదినాలు చూపించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు అన్నారు. మంగళవారం ఎన్ఎండీసీ అధికారులు ఎం.శ్రీధర్, డి.రాజులతో కొత్వాల, సాబీర్‌పాషాలు సమావేశమయ్యారు. గత 30 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఎన్ఎండీసీలో పనిచేస్తున్న 51 మంది కాంట్రాక్టు కార్మికులకు వేతన దినాలు సరిపోకపోవడాన్ని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు కార్మికులకు నెలకు పది పనిదినాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కార్యదర్శి బానోత్ బాలు నాయక్, సకినాల కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నుంచి అల్లి కాంతయ్య, మానిక్‌చంద్, దారా చిరంజీవి, పులి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం




పాల్వంచ టౌన్, జనవరి 7 - (ప్రభాతవార్త):
నియోజకవర్గంలోని సుజాతనగర్ గ్రామానికి చెందిన పెరుమాళ్ళ నరసింహారావు అనే ఆటో డ్రైవర్ ఆటో నడుపుకుంటూ తన తల్లిని, భార్యని, ఇద్దరు పిల్లల్ని పోషిస్తున్నాడు. ఆ క్రమంలో కొంతకాలం నుండి ఆయాసం వస్తుండగా గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్లి టెస్టులు చేయించుకున్నాడు. గుండెకి రంధ్రం పడింది ఆపరేషన్ చేయాలి అన్నారు. వెంటనే హైదరాబాద్ ఒక కార్పొరేట్ హాస్పిటల్‌కి వెళ్లి ఆరోగ్యశ్రీ కార్డుతో ఆపరేషన్ చేయించుకున్నారు. కానీ బయట టెస్టులకు మందులకి ఇంకా మిగిలిన వాటికి నాలుగులక్షల దాకా అప్పు చేశారు. అయినా నయం కాలేదు. దీంతో మందులు కొనడానికి డబ్బులు లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి చలవాది ట్రస్టు ఆధ్వర్యంలో వెంటనే స్పందించి మందుల కోసం రూ. 5000 ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ... నాకు ఉన్నంతలో వైద్యం కోసం, పెళ్లి కోసం, చదువు కోసం, వచ్చేవారికి లేదనకుండా తప్పనిసరిగా సహాయం చేస్తూనే ఉంటాను, చేస్తాను కూడా భగవంతుడు నాకు అవకాశం ఇచ్చినంతవరకు కచ్చితంగా చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘముకన్వీనర్‌చలవాదిప్రకాష్, చలవాదిరాజ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

## ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

పాల్వంచ టౌన్, జనవరి 7 - (ప్రభాతవార్త):



రైతులు పండించిన ప్రతీ ధాన్యంపు గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్‌లలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల సహకార మార్కెటింగ్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యంలోని తేమ శాతాన్ని, సన్న ధాన్యం నాణ్యతను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం అమ్మినా, రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 ప్రభుత్వం బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, వైరా ఏఎంసీ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, సెంటర్ ఇంచార్జి రాజు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవు

- స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు
- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్



కొత్తగూడెం క్రైం, జనవరి 7 - (ప్రభాతవార్త):
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను ఆపి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు సుమారుగా నంబర్ ప్లేట్లు లేని 40 వాహనాలను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చైన్ స్నాచింగ్, దొంగతనాలకు పాల్పడే నేరస్తులు ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగిస్తున్నారని, అట్టి నేరాలను అదుపు చేయడం కోసమే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



కొత్తగూడెం, జనవరి 7 - (ప్రభాతవార్త):
2025 సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ను రూపొందించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డి.ఎం.సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనకగిరి గుట్టలకు వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**పర్యాటకుల కోసం అటవీ ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు**

**పర్యాటకులకు పసందైన గిరిజన వంటలు**

**పర్యాటకుల బృందానికి ప్రత్యేకంగా గాడ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

చండ్రుగొండ ప్రభాతవార్త

త్వరలో జరగబోయే ముక్కోటి ఏకాదశి



పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటకులు బెండలపాడు లోని కనకగిరి గుట్టలను సందర్శిస్తారని వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను బ్యాంబో క్లస్టర్ సభ్యులను కోరారు. మంగళవారం బెండలపాడు లోని బ్యాంబో క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి



సందర్శించారు. త్వరలో జరగబోయే ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశ విదేశాల నుంచి భద్రాచలం సీతారామచంద్రస్వామి నీ దర్శించుకునేందుకు భక్తులు, పర్యాటకులు, వేల సంఖ్యలో వస్తుంటారు. అందులో భాగంగా బెండాలపాడు ఉన్న కనకగిరి గుట్టలను కూడా సందర్శించేందుకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ పర్యటనకు తీసుకోవాల్సిన వసతులపై, రక్షణపై, స్థానిక అధికారులు గిరిజనులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యాటక కేంద్రంగా అంచెలంచెలుగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా చండ్రుగొండ మండలంలోని కనకగిరి గుట్టలు కూడా పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ముక్కోటి స్వామివారి దర్శనం అనంతరం భక్తులు కనకగిరి గుట్టలను సందర్శించే అవకాశం ఉన్నందున ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



స్థానిక గిరిజనులు, అధికారులు, పగడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పర్యాటకులు అటవీ ప్రాంతంలో సందర్శించే సమయంలో వారికి దారి మార్గం అర్థమయ్యేలా 200 మీటర్లకు ఒక సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని. ప్రతి 20 మంది పర్యాటకుల బృందానికి ఒక గార్డును, అలాగే ప్రతి పర్యాటకుడికి ఒక చేతి కర్రను, పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పర్యాటకులు సందర్శించే సమయంలో వారికి కావాల్సిన ఆహారం, వసతి ఏర్పాట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఆదివాసి వంటకాలను పర్యాటకుల కోసం ప్రత్యేకంగా వండి వడ్డించాలన్నారు. అలాగే పర్యాటకులు ఉండేందుకు వీలుగా గుడారాలను సైతం ఏర్పాటు చేసుకుంటే పర్యాటకుల సంఖ్య అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. బ్యాంబో క్లస్టర్ ద్వారా ఎదురు ఉత్పత్తులతో హిల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆదివాసీలు ప్రత్యేకంగా వండిన రాగిసంకటి, బొంగు చికెన్, తో కలెక్టర్ భోజనం చేశారు.

## అటవీ ఫారెస్ట్ రూల్స్ ప్రకారమే పర్యాటకులు సందర్శిస్తారు

చండ్రుగొండ ప్రభాతవార్త

అడవి ఫారెస్ట్ రూల్స్ ప్రకారమే పర్యాటకులు కనకగిరి గుట్టలను సందర్శిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం బెండలపాడు గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ను తల్లాడ డిప్యూటీ రేంజ్ అధికారి సురేష్ కుమార్ తన సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కనకగిరి గుట్టలను సందర్శించే పర్యాటకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అటవీ సంరక్షణ పై, చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అటవీ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సిందేనన్నారు. వచ్చే పర్యాటకులు కూడా బెండాలపాడు గ్రామ శివారులోని బ్యాంబో క్లస్టర్ వద్దకు చేరుకొని తమ వాహనాలను ఇక్కడే పార్కు చేసుకొని కాలిబాటన కనకగిరి గుట్టలను సందర్శిస్తారన్నారు. అలాగే అడవిలోకి నిప్పు కు సంబంధించిన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కూడా పంపే ప్రసక్తే లేదన్నారు. వచ్చే పర్యాటకులు కూడా బ్యాంబో క్లస్టర్ వద్దనే భోజనాలు చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ సంరక్షణను ఎవరు ఉల్లంఘించిన అట్టివారిని ఉపేక్షించేది లేదన్నారు. కనకగిరి హిల్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా పర్యాటక కేంద్రం కాబోతున్న తరుణంలో ఈ ప్రాంతంలో



ఉన్న ఆదివాసి గిరిజనులకు, యువతకు, వ్యాపారస్తులకు, ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మలకుంట బీట్ ఆఫీసర్ లావణ్య, స్ట్రైక్ ఫోర్స్ మునీర్, నవీన్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు



కొత్తగూడెం టౌన్, జనవరి 7 - ప్రభాతవార్త:

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదని వారే నిజమైన జాతి నిర్మాతలని, ఉపాధ్యాయులకు సముచిత గౌరవం, స్థానం ఇచ్చినప్పుడే ఆ సమాజం సుఖసంతోషాలతో పరిడఢిల్లుతుందని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. టీఎస్టీపీఏ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడు తూ... శాసనమండలిలో ప్రాథమిక ఉపాధ్యాయులకు 6 ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడానికి కృషి చేయాలని, గతంలో హామీ ఇచ్చిన విధంగా ప్రాథమిక ఉపాధ్యాయులకు పది వేల హెచ్ఎం పోస్టులను మంజూరు కోసం అసెంబ్లీలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని , ప్రాథమిక విద్య బోధనకు అవరోధంగా మారినా ఎఫ్ఎల్ఎన్ పథకాన్ని రద్దు చేయాలని టిఎస్పిటిఎ జిల్లా శాఖ ఎంఎల్ఏ కు ప్రాతినిధ్యం వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె హెచ్ జవహర్ బాబు, బి మోతిలాల్, మహిళా విభాగం అధ్యక్షురాలు కె మంగా, ప్రధాన కార్యదర్శి రజియా బేగం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి



కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వేతనాలు 18 వేలు పెంపు హామీ ప్రభుత్వం అమలు చెయ్యాలి, మినీ టీచర్స్‌కు పెంచిన వేతనం అమలు ఎందుకు చేయటం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునేంనేని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం ఎదుట జరిగిన అంగన్వాడీ కార్యకర్తల ధర్నాలో మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రా లు బలోపేతంకు అధిక నిధులు కేటాయింపులు చెయ్యాలని, పక్కా భవనాలు విద్యుత్, మరుగు దొడ్లు, త్రాగునీరు, అట బొమ్మలు, రూమ్స్‌లో రంగులు, ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెయ్యాలి అని అన్నారు. ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఇతర పెండింగ్ బిల్స్, మినీ టీచర్స్ పదోన్నతి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీతం 7,500 నుండి 13,650 రూపాయలు పెంచి అమలు పర్చకుండా గత 9 నెలలు నుండి మినీ టీచర్ గౌరవ వేతనం మాత్రమే అందిస్తున్నారు అని అన్నారు. తక్షణం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు ప్రభుత్వం సానుభూతి తో ఆలోచన తో పెండింగ్ మినీ టీచెర్స్ వేతనాలు అందించాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని అన్నారు. అని అంగ న్వాడీ సెంటర్స్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు పెంచాలి అని ఖాళీ గా ఉన్న ఆయా టీచర్ పోస్ట్ లు భర్తీ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యద ర్శి నరాటి ప్రసాద్ ,జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య , అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోయేసియేషన్ జిల్లా అధ్యక్షులు గొనె మణి , కార్యదర్శి రెడ్డి అరుణ , నాయకులు భూక్యా లలిత , వేల్పుల మల్లికార్జన్ , బండి నాగేశ్వ ర రావు , అన్నరపు వేంకేటేశ్వర్లు , వెంకట్రావు , నిమ్మల రాంబాబు , విజయ , వినోద , శ్రీ లత ,సరోజ , ఇంద్ర ,నాగలక్ష్మి , సావి త్రి , సం ధ్య , మాదవి , రమాదేవి ,విజయ లక్ష్మి , సునీత, వరుణ్ , పాల్గొన్నారు

## వార్తా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మైనింగ్ ఏడీ దినేష్‌కుమార్



కొత్తగూడెం టౌన్, జనవరి 7 - ప్రభాతవార్త:

వార్తా జాతీయ పత్రిక నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన క్యాలెండర్‌ను మైనింగ్ ఏడీ దినేష్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రత్యేక కథనాలను ప్రచురిస్తూ తనవంతు పాత్ర పోషిస్తున్న వార్తా పత్రికను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఆర్ఐతో పాటు వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, టౌన్ రిపోర్టర్ ప్రతాప్, రుద్రంపూర్ రిపోర్టర్ శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియా లో అప్రెంటిషిప్ ఇవ్వాలి



రుద్రంపూర్, జనవరి 7 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో అప్రెంటిస్‌లను ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియాలో అప్రెంటిషిప్ ఇవ్వాలని ఏరియా జీఎం శాలెంరాజుకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ఎండీ రజాక్ కోరారు. సింగరేణి సంస్థలో అప్రెంటిస్‌లను 11 ఏరియాలలో తీసుకోవడం జరుగుతుందని, గత ఐదు ఆరు సంవత్సరాల నుండి ఏ ఏరియా వారిని వారి ఏరియాలలోనే తీసుకోవడం జరిగేదని, కానీ ఇప్పుడు ఎవరి ఏరియాలో వారిని ఇవ్వకుండా ఏరియా మార్చడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, అభ్యర్థులకు స్థానికంగానే అప్రంటీస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి, ఇంజనీర్ అనిల్, ఫిట్ సెక్రటరీ సాగర్, సత్తార్ భాష, లక్ష్మణ్ రాజు, కిషోర్, కృష్ణ, క్రాంతి తదితరులు ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సీఎంఆర్ ఆఫ్ చెక్కులను పంపిణీ చేసిన పోతినేని

**బోనకల్. ప్రభాతవార్త,,**

మండల పరిధిలోని తోటికుంట్ల బోనకల్ గ్రామాలకు చెందిన ఇరువురికి సీఎంఆర్ ఆఫ్ చెక్కులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నన్నా నాగేశ్వరరావు మంగళవారం బాధితులకు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో తూటికుంట్ల గ్రామానికి చెందిన మువ్వా వీరయ్యకు రూ.60 వేల రూపాయల చెక్కును, బోనకల్ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు జిల్లా విశ్వనాథంకు రూ. 60 వేల రూపాయల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి కృషితో సీఎంఆర్ ఆఫ్ చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితులకు సహాయం మంజూరు చేస్తారని ఈ అవకాశాన్ని బాధితులు వినియోగించుకోవాలని కోరారు. అటువంటి వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు వారికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం మంజూరు చేయించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన కార్యదర్శి మడుపల్లి గోపాలరావు



సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారి సురేష్ తూటికుంట గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు తుళ్లూరు రమేష్ నోముల పుల్లయ్య, పాపినేని అప్పారావు, పాపినేని రమేష్ ,పాపినేని వెంకట్రావు, కుదురుపాటి వెంకటేశ్వర్లు బోనకల్ గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం సర్వే చేస్తున్న అధికారులు

**మధిర జనవరి 7 ప్రభాతవార్త**

మధిర పట్టణంలో గడిచిన కొన్నేళ్లుగా వివాదాస్పదంగా కొనసాగుతున్న హిందూ స్మశాన వాటిక స్థలాన్ని బుధవారం జిల్లా సర్వే అధికారి నేతృత్వంలో సర్వే చర్యలు చేపట్టారు. 424 సర్వే నెంబర్లు ఉన్న సుమారు 10 ఎకరాల 20 గుంటల స్థలం కు సంబంధించి దానికి అనుసంధానంగా ఉన్న మరో సర్వేనెంబర్ భూమి తో పాటు ప్రభుత్వ భూమిగా ఉన్న ప్రాంతము నాలా డ్రైనేజీ తదితర స్థలాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఆక్రమణల పేరుతో వివాదం నెలకొన్నది. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినదిగా పేర్కొంటున్న భూమిలో పెద్ద ఎత్తున పెద్ద భవన నిర్మాణాలు ఇతర కట్టడాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. సుదీర్ఘకాలంగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటూ ఇటీవల తమ కుటుంబ సభ్యులకు భూమి బదలాయింపు చేసిన కేసుకు సంబంధించి కూడా స్మశాన స్థలంలోనే ఈ భూమి ఉన్నదన్న కోణంలో పలు ఆక్షేపణలు వెలుగుచూసాయి. అయితే అటు ప్రభుత్వ స్థలానికి ఇటు స్మశాన స్థలానికి నాలాగా గుర్తించిన స్థలానికి సంబంధించి గతంలో సర్వే



నిర్వహించి హద్దులను వేయడం జరిగింది. అయినప్పటికీ భూమి అన్యాక్రాంతం జరిగిందన్న ఆరోపణలు నేపథ్యంలో తాసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ నాయకులు, కౌన్సిలర్లు ఫిర్యాదులతో కూడిన వినతి పత్రాలను అందించడంతోపాటు, కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసిన నేపథ్యంలో సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఈ క్రమంలో బుధవారం జిల్లా సర్వే అధికారి వెంకట్ రావు మధిర తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని అంశానికి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డులతో వివాదంగా ఉన్న స్మశాన స్థలాన్ని పరిశీలించారు. పూర్తిస్థాయిలో రికార్డులతో పాటు పరిసర ప్రాంతాల భూముల యజమానులకు నోటీసులను అందజేసి తిరిగి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించనున్నట్లు డి ఏ ఓ వెంకట్రావు తెలిపారు. అయన వెంట మండల సర్వేయర్ ఉషారాణి ఆర్ ఐ భానుప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సిపిఎం నుంచి ఉమ్మనేని కోటయ్య బహిష్కరణ

**బోనకల్. ప్రభాతవార్త,,**



మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని కోటయ్యను సిపిఎం నుంచి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు. బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ ప్రకటించారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల స్థాయి విస్తృత సమావేశం బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని కోటయ్య సొసైటీ ఎన్నికల దగ్గర నుంచి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. . సర్పంచ్, సొసైటీ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేయటమే కాక ఓడించటానికి తీవ్ర ప్రయత్నాలు చేశారని తెలిపారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య లో నిందితులుగా ఉన్న వారితో కలిసి మెలిసి తిరుగుతూ పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.. గోవిందాపురం ఎల్ గ్రామంలో ఉమ్మినేని కోటయ్య పార్టీని దెబ్బతీయటానికి శత్రువు పార్టీలతో చేతులు కలిపారని తెలిపారు. గ్రామ శాఖలు ఉమ్మినేని కోటయ్యకు తన ప్రవర్తన మార్చుకుంటారేమోనని ఒక అవకాశం ఇవ్వాలని కోరారని తెలిపారు. ఉమ్మినేని కోటయ్యకు సిపిఎం అవకాశం ఇచ్చిన తన వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని తెలిపారు. చివరకు డివిజన, మండల కమిటీలలో సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. మరి కొంతకాలం పాటు వేచి ఉంటే ఉమ్మినేని కోటయ్య పార్టీకి మరింత తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉందని, అందువల్లే సిపిఎం నుంచి ఉమ్మినేని కోటయ్యను బహిష్కరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. సిపిఎం మండల స్థాయి విస్తృత సమావేశంలో ఉమ్మనేని కోటయ్యను సిపిఎం నుంచి బహిష్కరిస్తున్నట్లు గోపాలరావు ప్రకటించారు. నేటి నుంచి సిపిఎం కు ఉమ్మనేని కోటయ్యకు ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సిపిఎం శ్రేణులు, ప్రజలు గమనించాలనుకోరారు.

పార్టీ సభ్యుత్వం మూడు సంవత్సరాలనుండి లేదని కోటయ్య చెపుతున్నారు.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



**మధిర జనవరి 7 ప్రభాతవార్త**

తెలుగు జాతీయ దినపత్రిక వా ర్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. మధిరలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, వార్త నియోజకవర్గ స్టాఫ్ రిపోర్టర్ శ్రీరామోజు యోగేష్, మిరియాల శ్రీనివాస్, గణేష్, కిషోర్ తదితరులు ఉన్నారు.

## స్మశానానికి దారేది

**అశ్వాపురం టౌన్,ప్రభాతవార్త, జనవరి 07:**

అశ్వాపురం పంచాయతీ పరిధిలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు వెళ్ళుటకు సరైన దారి లేక నాన అవస్థలు పడుతున్నమంటూ మంగళవారం తహశీల్దార్ స్వర్ణ కు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. రెవిన్యూ నక్షయాలో దారి ఉన్నప్పటికీ, ఆ దారి కొంతమంది చేతిలో కబ్జాకు గురికావడం వల్ల, స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగ లేక ఎస్సీ కాలనీ, కాల్వ బజార్, చిన్న తండా, మల్లమ్మ సెంటర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు.



**పినపాక ప్రభాతవార్త, జనవరి 7.**

జనవరి ఒకటి నుంచి 31 వరకు జరిగే జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనాదారులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని అదేవిధంగా ప్రాణ రక్షణ కోసం రోడ్డు బాధ్యత చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు వెంటా కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రమాదాలకు కారణం కాకూడదని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లు పలు వాహనాల డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2 కజీల గంజాయి స్వాధీనం - ముగ్గురిపై కేసు నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :**

మణుగూరు మండల పరిధిలోని సమితిసింగారం గ్రామంలో ఓ బెల్ట్‌షాపుపై విశ్వసనీయ సమాచారం మేరకు దాడిజరిపిన మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్ షాపు తనిఖీ చేయగా 2కేజీల గంజాయి లభించింది. ఇట్టి కేసులో ఐదుగురిపై కేసు నమోదుకాగా.. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి పూర్తి సమాచారం సేకరించారు. సమితిసింగారం గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న స్వరూప, అభి, రమేష్, వసీంఅక్రం ఒరిస్సా రాష్ట్ర చిత్రకొండ నుంచి నగేష్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ.5800లకు గంజాయి కొనుగోలు చేసినట్లుగా సమాచారం రాబట్టారు. ఈ కేసులో అభి, చిత్రకొండకు చెందిన నగేష్‌లు పరారీలో ఉన్నట్లు పేర్కొన్న పోలీసులు మిగిలిన నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# అపోహాలొద్దు

**- కొత్తగూడెం, పాల్వంచ అభివృద్ధి కోసమే కార్పొరేషన్...**
**- సుజాతనగర్ ప్రాంతం మరింతగా అబివృద్ధి చెందుతుంది**
**- కార్పోరేషన్‌తో పాల్వంచ సమస్య తీరుతుంది**
**- రామవరంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం కృషి**
**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...**



కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్‌లను కలుపుతూ కార్పొరేషన్ చేయడం వలన అభివృద్ధి జరుగుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న హరిత టూరిజం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... కార్పొరేషన్ కావడం వలన పాల్వంచ, కొత్తగూడెం తో పాటు సుజాతనగర్ లోని ఏడు గ్రామ పంచాయతీలను కలుపుకొని కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు జరగడం వలన పాల్వంచ కొత్తగూడెం సుజాతనగరం సర్వే గంగా అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఎన్నో ఏళ్లుగా పాల్వంచ మున్సిపాలిటీలో పరిధిలో ఎన్నికలు జరగటం లేదు. కార్పొరేషన్ కావడంతో ఇక ఆ సమస్య కూడా తీరినట్టయింది అని అన్నారు... కార్పొరేషన్ ఏర్పాటు వలన గిరిజనులకు ఎలాంటి నష్టము జరగదని వాళ్లకు ఉండాల్సిన చట్టాలు హక్కులు అలాగే ఉంటాయని పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్ కోసమో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని రామవరంలో ఎయిర్పోర్ట్ నిర్మాణం. జరుగుతుందన్నారు.. కార్పొరేషన్ ఏర్పాటు అవడం వలన టాక్సు పెరుగుతాయని భయాందోళన అవసరం లేదని నామినల్గానే టాక్సు ఉంటాయని పేర్కొన్నారు... కార్పొరేషన్ వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో నుండి నిధులు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. అలా వచ్చే నిధులతోటి కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలతో పాటు ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూములకు మంచి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. అలాగే కొత్తగూడెంలో చిల్డ్రన్ పార్క్ తో పాటు. ఇండోర్ స్టేడియం. జూ పార్క్. అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు సాయి శక్తుల ప్రయత్నాలు చేస్తున్నానని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్ఆర్ పెరుగుతుందని ఎవరు కూడా కార్పొరేషన్ పై అపోహాలు పెంచుకోవద్దని సూచించారు... కార్పొరేషన్ ఏర్పాటులో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి కృషి మరువలేదని కార్పొరేషన్ ఏర్పాటులో వారు కీలక భాగస్వామ్యులయ్యారని కొనియాడారు. కార్పొరేషన్ ఏర్పాటు అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు వస్తాయని అభివృద్ధి విస్తృతంగా ఉంటుందని తెలిపారు. కార్పొరేషన్‌లో ఆస్తుల విలువ పెరుగుతాయని, టాక్సులు పెరుగుతాయని కొద్ది మంది అపోహ పడుతున్నారని, భారీ మొత్తంలో టాక్సులు ఉండవన్నారు. విద్యార్థులకు వీసా, పాస్ పోర్ట్ పొందుటకు సులువుగా ఉంటుందన్నారు. జిల్లాలో బొగ్గు, విద్యుత్, ఖనిజాలు ఉన్నాయి కాబట్టి ఆధారిత అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు అవుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల రిజర్వేషన్లు కోల్పోతారని అపోహలు వద్దని, పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదని ఇందుకు ఉదాహరణ మధ్య ప్రదేశ్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్ గిరిజన రాష్ట్రాలని, గిరిజన ప్రాంతం , గిరిజన చట్టాలు అమలులో ఉన్న రాష్ట్రాలైనప్పటికీ కార్పొరేషన్ విధానం అమలులో ఉందని వివరించారు. రిజర్వేషన్లు, గిరిజన చట్టాలకు ఎటువంటి నష్టం ఉండదు, పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదు. ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం డిస్టెన్స్ లిమిటేషన్ నిబంధన లేదు కాబట్టి కొత్తగూడెం ఎయిర్పోర్ట్ ఏర్పాటు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, రెండు నూతన ఆర్టీసీ బస్టాండ్ ల నూతన నిర్మాణం, జిల్లా పరిషత్ కార్యాలయం, ఎంఆర్ఓ, ఎంపీడీవో కార్యాలయాలకు నూతన భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు, నూతన బొగ్గు బావుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, స్పోర్ట్స్ అభివృద్ధి ఇండోర్ స్టేడియం, ఐటీ హబ్ జులాజికల్ పార్క్ ఏర్పాటుకు అవకాశం. రాష్ట్రంలోనే మన జిల్లా రెండవ పారిశ్రామిక జిల్లాగా ఉందని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉందని కొత్తగూడెం అభివృద్ధి జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభివృద్ధికి ముఖ్యమంత్రిని సానుకూల దృక్పథంతో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా. జడ్పీ చైర్మన్ మాజీ కంచర్ల చంద్రశేఖర్ రావు, తూమ్ చౌదరి. ఆల మురళి. బిక్కసాని నాగేశ్వరరావు. నాగ సీతారాములు. పెదబాబు. మురళి.శ్రీను. జమలయ్య. దేవి ప్రసన్న. గోవిందు. గణేష్. పోనేం శ్రీను. గౌస్ పాషా. కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో 2,04,978 మంది ఓటర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :



పినపాక నియోజకవర్గంలోని 245పోలింగ్ కేంద్రాలలో 2,04,978 మంది ఓటర్లు ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు కేంద్రాలవారీగా ఓటర్ల తుదిజాబితా 2025ను ఇప్పటికే విడుదల చేసినట్లు మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి మంగళవారం తెలిపారు. నూతన జాబితా తయారీలో భాగంగా గతేడాది ఆగస్టు 30 నుంచి అక్టోబర్ 18వరకు బీఎల్వోలు ఇంటింటిసర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మృతుల, వలస ఓటర్ల తొలగింపుతో పాటు ఈ ఏడాది జనవరి 1 నాటికి 18ఏళ్లు నిండిన యువతకు కొత్తగా ఓటుహక్కు కల్పించేందుకు ఫాం-6 ధరఖాస్తును స్వీకరించామన్నారు. రెండు నెలల పాటు కొనసాగిన సర్వేతో పాటు ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులపై విచారణ చేపట్టి ఆయావివరాలతో గత ఏడాది అక్టోబర్ 29న ఓటరు ముసాయిదా జాబిదా విడుదల చేసినట్లు తెలిపారు. దీనిపై వచ్చిన అభ్యంతరాలతో పాటు కొత్తగా మార్పులు, తొలగింపులకు వచ్చిన ధరఖాస్తులను విచారించి తుధి జాబితా ప్రచురించినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 2,04,978 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1,00,279మంది పురుషులు, 1,04,694 మంది మహిళలు, 5మంది ఇతరులు ఉన్నారు. మణుగూరు మండలంలో 59277 మంది ఓటర్లలో పురుషులు 28983, మహిళలు 30292 ఇతరులు 2 ఉన్నారు. అశ్వాపురం మండలంలో మొత్తం 33261 ఓటర్లలో పురుషులు 16055, మహిళలు 17206 ఉన్నారు. పినపాక మండలంలో మొత్తం 27138 ఓటర్లలో పురుషులు 13139, మహిళలు 13998, ఇతరులు 1 ఉన్నారు. కరకగూడెం మండలంలో మొత్తం 12823 ఓటర్లలో పురుషులు 6377, మహిళలు 6446 ఉన్నారు. బూర్గంపాడు మండలంలో మొత్తం 50033 ఓటర్లలో పురుషులు 24523, మహిళలు 25508 ఇతరులు 2 ఉన్నారు. ఆళ్లపల్లి మండలంలో మొత్తం 9082 ఓటర్లలో పురుషులు 4531, మహిళలు 4551 ఉన్నారు. గుండాల మండలంలో మొత్తం 13364 ఓటర్లలో పురుషులు 6671, మహిళలు 6693 ఉన్నారు. పినపాక నియోజకవర్గంలో పురుషుల కంటే 4,415 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన ఆరు వందల బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని ఖానాపురం ఇండస్ట్రియల్ ఏరియా లోని పాత రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరు వందల బస్తాల ప్రజా పంపిణీ బియ్యం ను మంగళవారం ఖానాపురం హావేలి పీఎస్ సీఐ భాను ప్రకాష్ పట్టుకున్నట్లు తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని అన్నారు. పట్టుబడి నబియ్యం ఎక్కడి నుంచి సేకరించి, ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారనే అనే కోణంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రాథమికంగా షేక్ నజీర్ (28) అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

## తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :



ప్రతిఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలో జాతీయరోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతివాహనదారుడు సరైన ధృవీకరణపత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. తొలుత ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల ఏకగ్రీవం

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 7 ప్రభాత వార్త

నాయి బ్రాహ్మణ సంగం ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు. రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని, సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం, యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు, శతకోటి వెంకటేష్, యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి**

**అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



*ఖమ్మం, జనవరి 7, ప్రభాత వార్త :*

మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హోం గార్డ్స్ కేటాయింపు, మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హోం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## చందుకు జాతీయ స్థాయి అవార్డు

*ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త :*




తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుని నిర్వహకులు అభినందిస్తూ ఖిమూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డుఖి ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## సర్వజ్ఞ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 7, ప్రభాత వార్త:*




ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్స వాలు నిర్వహించారు. సర్వజ్ఞ పాఠశాల అన్నిటిలోనూ ముందే ఉంటుంది అనడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. జనవరి 7న విద్యార్థులందరితో రోడ్డు భద్రత పై ర్యాలీ చేయడం జరిగింది. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు "వేగం కన్నా, ప్రాణం మిన్న" అనే నినాదంతో విద్యార్థులందరూ "హెల్మెట్ లేని ప్రయాణం నేరం" అని, ట్రాఫిక్ రూల్స్ ను అందరూ పాటించాలని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ సాగర్ బాబు పాల్గొని ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ గురించి వివరించారు. దేశంలో ప్రతి సెకన్ కు ముగ్గురు రోడ్డు ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ కన్న వాళ్లకు జీవితాంతం కన్నీళ్లను మిగాల్చవద్దని, ప్రతి ఒక్కరు నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు ఉండవని అన్నారు. అలాగే సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్ గారు పాల్గొని రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకోవాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో బయటకు వెళ్ళినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడేలా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమా , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇశ్రాయేల్ తీర్థయాత్రకు కార్యాలయాన్ని ప్రారంభించిన బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్

*ఖమ్మం కల్చరల్ జనవరి 7 ప్రభాత వార్త:*



ఖమ్మం పట్టణం బైపాస్ రోడ్డులోని స్థానిక కరుణగిరి కాంప్లెక్స్ నందు బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్ చే హోలీల్యాండ్ టూర్ అనగా యెరూషలేము యాత్రకు వెళ్ళదలచిన క్రైస్తవ విశ్వాసులకు మార్గదర్శకం చేయుటకు కార్యాలయము ప్రారభించబడినది . యెరూషలేము యాత్రకు వెళ్లాలని అనేక క్రైస్తవ విశ్వాసులకు ఆశా ఆసక్తి ఉన్నప్పటికీ ఎలా వెళ్లాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి కార్యాలయం అందుబాటులో ఉండుట వలన అందరికి అనుకూల మరియు సులువైన విధంగా మార్గం సుగమనమోతుందని భావించి క్రైస్తవ విశ్వాసులందరు ఈ మంచి అవకాశం వినియోగించుకుంటే మంచిదని ఫాదర్ ఉపన్యసించారు . కార్యాలయము నిర్వాహకులు డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు మాట్లాడుతూ యెరూషలేము యాత్రలో ఇశ్రాయేల్ దేశంతోపాటు ఈజిప్ట్ పాలస్తీనా మరియు జోర్డాన్ అను మొత్తం నాలుగు దేశాలలో పరిశుద్ధ బైబిల్ గ్రంథములోని అనేక పవిత్ర స్థలాలను చూపిస్తూ వాటి ప్రాముఖ్యతను సంపూర్ణంగా వివరిస్తూ ఈ యాత్ర ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమములో పాస్టర్ శ్యామ్ బాబు , బ్రదర్ కరుణాకర్ , బ్రదర్ ప్రభాకర్ , బ్రదర్ రాఘవులు బ్రదర్ ఛారి , బ్రదర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రియదర్శిని లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 7, ప్రభాత వార్త:*

ప్రియదర్శిని మహిళల కళాశాలలో ఖిసంక్రాంతిఖి వేడుకలు సంప్రదాయం, సంస్కృతిని తలపించాయి. సంక్రాంతి రైతుల పంటల పండుగ కావడంతో విద్యార్థుల్లో సంప్రదాయ విలువలు, సంస్కృతిని పెంపొందించేందుకు కళాశాల యాజమాన్యం ఈ పండుగను నిర్వహించింది. చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో విలువలు, సంప్రదాయం, సంస్కృతిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు భారతీయ గ్రామ సంప్రదాయాలను చాటిచెప్పేందుకు ఇసుక తిన్నెలపై నిర్మించిన మట్టి గుడిసెలతో సినిమా షూటింగ్‌ను తలపించేలా ఉన్నాయని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ మంచి పంట పండించినందుకు ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ, శ్రేయస్సును స్వాగతించడానికి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ పండుగలు సంప్రదాయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా బొమ్మల కొలువు ,భోగి మంటలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థినులకు వివిధ ముగ్గుల, మెహంది సాంప్రదాయ దుస్తులతో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారనితెలిపారు. రంగురంగుల రంగోలీలు, హరిదాసు, భోగి మంటలతో క్యాంపస్‌లో పండుగ వాతావరణం నెలకొంది, ఉపాధ్యాయులు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తమ పండుగను చక్కగా అలంకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, సాంస్కృతిక ఇన్చార్జులు డాక్టర్ పి విజయలక్ష్మి, అనిత, హేమ సుబ్బలక్ష్మి, కీర్తి రాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## హాస్పిటల్ యాజమానికి చెత్త వేసినందుకు రూ 10 వేలు ఫైన్

*ఖమ్మం వైద్య విభాగం,జనవరి 7 ప్రభాత వార్త*



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 43 డివిజన్ రేవతి సెంటర్ లో సాయిరాం హాస్పిటల్ వారు డ్రైనేజ్ ని బ్లాక్ చేసినందుకు గాను హాస్పిటల్ యాజమాన్యానికి శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, మున్సిపల్ అధికారులు 10000 జరిమానా విధించడం జరిగినది .. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, స్థానిక జవాన్ శివారెడ్డి శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.




# అన్నివర్గాల పేదలకు అండగా ప్రజాప్రభుత్వం

**- నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- మణుగూరులో 66మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*

ప్రజాప్రభుత్వం కాంగ్రెస్‌ప్రభుత్వమని అన్నివర్గాల నిరుపేదలకు అండగా ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో 66మంది లబ్ధిదారులకు రూ.22,70,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. పినపాక నియోజకవర్గానికి 3,500ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లను కట్టించి ఇస్తామన్నారు. అవసరమైతే మరో 1000 ఇండ్లు కూడా తీసుకువస్తానని అన్నారు. అన్నివర్గాల పేదలకు న్యాయం చేస్తానని, పార్టీలకు అతీతంగా ఇండ్లు కట్టిస్తానని ఆయన అన్నారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన డబ్బును లబ్ధిదారులు జాగ్రత్తగా కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూచిపూడి బాబు, తాటి భిక్షం, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, బల్లెం సురేష్, బర్ల శ్వేతన్, తూపూడి శ్రీనివాస్, తమ్మిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పీఈటీ ఉషాకిరణ్‌కు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పీఈటీ ఉషాకిరణ్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన స్టేట్‌లెవెల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో మణుగూరు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పీఈటీ ఎం.ఉషాకిరణ్ 400మీటర్ల రన్నింగ్‌లో ప్రథమస్థానం, 200మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయస్థానం, 5కిలోమీటర్ల రన్‌లో ద్వితీయస్థానం సాధించి గోల్డ్‌మెడల్ అందుకున్న సందర్భంగా ఆమెకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మణుగూరు ఎంఈవో జి.స్వర్ణజ్యోతి, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూచిపూడి బాబు, కొర్సా ఆనంద్, తాటి భిక్షం, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, బల్లెం సురేష్, బర్ల శ్వేతన్, తూపూడి శ్రీనివాస్, తమ్మిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమల్లేపల్లిలో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొత్తమల్లేపల్లి గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ మణి గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు అనంతలక్ష్మి, వైద్యసిబ్బంది రాము, రవి, ఆశావర్కర్ అన్నపూర్ణ, కోఆర్డినేటర్ మారేశ్వరరావు, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పీవోడబ్ల్యూ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



పినపాక నియోజకవర్గం కృష్ణసాగర్ పంచాయతీలోని చింతా లక్ష్మీనగర్ గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) భద్రాచలం డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి, అధ్యక్షురాలు కొడిమ రాధమ్మ, రాపర్తి లక్ష్మి, కోసం రమణమ్మ, పరిష్కా రమణమ్మ, వైనాల నాగలక్ష్మి, కిరణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలుచేయాలి

**- మణుగూరు తహశీల్ ఆఫీసులో బీజేపీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



కామారెడ్డి బహిరంగసభలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో హామీల్లో భాగంగా ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలుచేయాలని కోరుతూ మణుగూరు మండల బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల హామీప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 40శాతం రిజర్వేషన్ కల్పించాలని ఓబీసీమోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు బోగే చందర్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు మీసాల దుర్గారావు, గుంటక వెంకట్, పల్లపు కిషోర్, కుంటా భద్రయ్య, మద్దోజు వెంకటాచారి, వెంకట్రావు, సంతప్‌కుమార్, సారయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ధీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



సింగరేణి కార్మికుల ధీర్ఘకాలిక సమస్యలను తక్షణమే సీఅండ్ఎండీ స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటుచేసి పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2, ఓసీ-4, కేసీహెచ్‌పీ, జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించలేకనే స్ట్రక్చర్ సమావేశం ఆలస్యం చేస్తున్నారని, గత నవంబరులో డైరెక్టర్(పా) వద్ద జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల ముఖ్యకోరికలు చర్చించలేదన్నారు. అయినప్పటికీ కార్మిక సమస్యలపై ఏమాత్రం పట్టింపులేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సీఅండ్ఎండీతో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటుచేసి కార్మికులకు సొంతింటి పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం గెలిచిన కార్మిక సంఘానికి కార్మికుని వేతనం బ్యాంకులో రికవరీ చేసుకోమని ఇచ్చిన ఆథరైజేషన్ స్లిప్పులను సరిగా చూసుకోకుండా జీతం చిట్టీలో రికవరీ చేయడం చట్టవిరుద్ధమన్నారు. తప్పుడు పద్ధతిలో రికవరీ చేసుకోవడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు టీవీఎంవీ ప్రసాద్, వల్లూరి వెంకటరత్నం, ఎం.లక్ష్మణరావు, నందం ఈశ్వరరావు, రామ్మూర్తి, విల్సన్, రాజు, లక్ష్మణరావు, సాయికృష్ణ, విజయ్‌కుమార్, సుమన్, కొడిశాల రాములు, కిరణ్‌కుమార్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్‌కు బెస్ట్ ఇన్నోవేటివ్ అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*



మణుగూరు మండలంలోని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు 2024 సంవత్సరానికి గాను బెస్ట్‌ఇన్నోవేటివ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నట్లు ఆ స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ మంగళవారం తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో మల్లారెడ్డి విద్యాపీఠ్ వారి ఆధ్వర్యంలో ఐబీడీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డ్స్-2024లో భాగంగా బెస్ట్ ఇన్నోవేటివ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గెలుచుకుందన్నారు. ఈ సందర్భంగా ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదేస్ఫూర్తితో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతాబయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ వరప్రసాద్‌రెడ్డి, సీడీలెంట్ గ్రూప్ అండ్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డీవీఆర్.మోహన్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్.ప్రీతిరెడ్డి, వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూరా నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**అశ్వాపురం పోలీస్ ఆధ్వర్యంలో ఆటోల తో ర్యాలీ.**

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి07:*

అశ్వాపురం ప్రధాన రహదారి చౌరస్తాలో సీఐ అశోక్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కలిగి ఉండాలని, సేఫ్టీ తో ప్రయాణించాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎవ్వరికీ ప్రమాదం జరుగదన్నారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేయవద్దన్నారు. రోడ్డు పై పార్కింగ్ చేసేటప్పుడు కూడా ట్రాఫిక్ జాం కాకుండా మీ వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ప్రతి వాహన దారుడు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మితి మీరిన వేగం ప్రమాదకరమన్నారు.మీ పై ఆధార పడ్డ మీ కుటుంబ సభ్యులను గుర్తుంచుకొని వాహనాలు నడపాలన్నారు. కార్యక్రమం లో ఆయనతో పాటు ఎస్ ఐ రవుఫ్,పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ లు, వాహనదారులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**- సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి**





*కల్లూరు, జనవరి 07, ప్రభాతవార్త*

రోడ్డు బాధ్యత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్ళాలని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని విద్యార్థులకుసూచించారు. వాహనాలను క్రాస్ చేసే సమయంలో అప్రమత్తతో ఉండాలని కోరారు. మూల మలుపు వద్ద వేగనియంత్రణ అవసరమని, సూచిక బోర్డులను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి షీల్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నివేదిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్‌లో చేరండి.. ఐకమత్యాన్ని చాటండి...



*కల్లూరు, జనవరి 07, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ సోదరులంతా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్‌లో సభ్యులుగా చేరి ఐకమత్యాన్ని చాటాలని ఆ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరు పట్టణంలోని కప్పలబంధం రోడ్డు ఎదురుగా ఉన్న చారి ఎలక్ట్రికల్ షాప్ ప్రాంగణంలో మండల ఎలక్ట్రీషియన్లతో కలిసి ఆ కమిటి రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటుగా ఆయన నిస్వార్థమైన 40 సంవత్సరాల సేవా చరిత్ర తెలియజేసిన కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఎలక్ట్రీషియన్ల ఆత్మ గౌరవాన్ని గురించి ఆలోచించి వారి సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేసి నేటి వరకు ఎలక్ట్రీషియన్ల సమాజ సంక్షేమానికి నిస్వార్థపూరితమైన సేవలు అందించిన కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఈ కరపత్రాలను ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సోదరులందరూ తప్పకుండా చదవి, ఆయన ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిన యూనియన్‌లో సభ్యులుగా చేరి మన ఐకమత్యం చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ఉపాధ్యక్షులు ధర్నాసి కరుణాకర్‌రావు, ఇల్లూరి రవి, చారి, మోషన్ భాష, నందిగం శ్రీహరి, గుండ్ల బాలాజీ, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

## శివ మృతి పట్ల విద్యార్థులు, అధ్యాపక బృందం సంతాపం

*కల్లూరు, జనవరి 07, ప్రభాతవార్త*





మిత్రులతో కలిసి ఆదివారం నాగార్జున సాగర్ కెనాల్ వద్ద సెల్ఫీ దిగుతూ ప్రమాదవ శాత్తు కెనాల్‌లో జారిపడి గల్లంతై మంగళవారం మృతదేహమై కనిపించిన మండల పరిధిలోని పడమరలోకారం గ్రామానికి చెందిన కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న పరిమి శివ ఆకస్మిక మృతి పట్ల కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్ధిని విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో రెండు నిమిషాలు మౌనం పాటించి, శివ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శివ కుటుంబంలో ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## జర్నలిస్ట్ చంద్రకర్ హత్యా దోషలను కఠినంగా శిక్షించాలి..



*ఇల్లందు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త:*

జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. చత్తీస్ గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాకు చెందిన ఎన్డిటీవీ రిపోర్టర్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఓ కాంట్రాక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయకుండానే బిల్లులు తీసుకున్నవైనాన్ని జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ వెలుగులోకి తెచ్చాడన్నారు. దీంతో ఆక్కడి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు పనులపై విచారణ చేపట్టింది. దీంతో కక్ష పెంచుకున్న కాంట్రాక్టర్ పథకం ప్రకారం ఈ నెల ఒకటో తేదీన ముఖేష్ చంద్రకర్ ను అత్యంత దారుణంగా హత్య గావించాడన్నారు. చేసిన తప్పులను సరి చేసుకోవాల్సింది పోయి వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టును హత్య చేయడం విచారకరమన్నారు. చంద్రకర్ లాంటి జర్నలిస్టుల హత్యలు ఈ దేశంలో కొత్తవి కాదన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక నేరాలను తప్పులను వెలికితీస్తున్న రిపోర్టర్ల పై దాడులు ఆగడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జర్నలిస్టులు కూడా తమను తాము రక్షించుకునేందుకు ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. చంద్రకరణ చంపిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, శనిగారపు రాజేష్, శేషు, సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, బత్తుల రాధాకృష్ణ, మహేందర్, నందు, విజ్ఞాన్, రాకేష్, సునీల్, డానియల్, సలీం తదితరులు ఉన్నారు.

## ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలి..



*ఇల్లందు, జనవరి 7, ప్రభాతవార్త:*

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు ఏరియా ఆసుపత్రి, రొంపాడు, కొమరారం, గుండాల, ఆళ్లపల్లి, సులానగర్ ఆస్పత్రుల వద్ద సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు మాట్లాడారు. కరోనా సమయంలో కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా ఆరోగ్యాలను కాపాడిన ఆశా వర్కర్లకు ఇప్పటివరకు ఫిక్స్ వేతనం లేదన్నారు. దానికి తోడు టార్గెట్లు విధిస్తూ, అధిక పని భారాన్ని మోపుతున్నారు అన్నారు. ఈ విషయాలపై రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించి హైదరాబాదులోని కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నా చేశామన్నారు. ఆరోగ్య శాఖ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి, మంత్రి సీతక్కతో చర్చలు జరిపిమన్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ నెల 10వ, తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రాలను అందించనున్నమన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వజ్జ సుశీల, చీమల రమణ, ఉమాదేవి, సుగుణ, హైమా, మల్లేశ్వరి, లక్ష్మి ఉన్నారు.

## యువకుని ఆత్మహత్య

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*

మండల పరిధిలోని సమితిసింగారం గ్రామానికి చెందిన టి.మహేష్(20) అనే యువకుడు సోమవారం రాత్రి మణుగూరు డిగ్రీ కళాశాల ఆవరణలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొత్తగూడెంలో ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న మహేష్‌ది స్వస్థలం మణుగూరు కాగా.. మంగళవారం ఓకోర్టు కేసు నిమిత్తం హాజరుకావాల్సి ఉండి మణుగూరుకు వచ్చాడు. ఈ నేపథ్యంలో తండ్రి శ్రీశైలం మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. సంఘటనా స్థలంలో మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీసులు కేసునమోదు చేసుకున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అజ్మీర దర్గా స్వీట్ పంపిణి ..



*ఇల్లందు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త:*

రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గా 813వ ఉర్సు షరీఫ్ ఉత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రముఖ కూరగాయల వ్యాపారి దివంగత యాకుబ్ సేటు కుమారులు స్వీట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా యాకుబ్ సేటు కుమారులు మాట్లాడారు. ప్రతి ఏడాది రాజస్థాన్ అజ్మీర్ దర్గా ఉత్సవాలను సందర్భంగా స్వీట్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ సేటు కుమారులు గౌస్, జానీ, ఖాజా, కాంగ్రెస్ నాయకులు కోటగిరి దన్ రాజ్, అడ్వకేట్ కలవల సుధాకర్, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా.




*ఇల్లందు, జనవరి 7, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సీఎస్పీ బస్తి సమీపంలో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలపై నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ఫారెస్ట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్ మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. ఇక్కడ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్ల ఇవ్వవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్గొనడం ఫారెస్ట్ అధికారులకు తగదన్నారు. ఇదే విధంగా అధికారులు వ్యవహరిస్తే నిరవధిక దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు తాగునీరు, మోలిక వసతులు కల్పించాలని కోరారు. అంతకుముందు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్, ఖాదర్, పులిపాటి వీరభద్రం, సుజాత, వెంకన్న, కమల తదితరులు ఉన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*

మణుగూరు మండల పరిధిలోని బండారుగూడెం సబ్‌సెంటర్‌లో మిడిల్‌లెవల్ హెల్త్‌ప్రొవైడర్‌గా విధులు నిర్వహిస్తున్న హిమబిందు అనే యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సోమవారం రాత్రి 30 టాబ్లెట్లు మింగడంతో అపస్మారక స్థితికి వెళ్లిన ఆమెను మణుగూరు 100పడకల ఆస్పత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. విధి నిర్వహణలో భాగంగా తోటి సిబ్బందితో వివాదాలు ఉన్న నేపథ్యంలో ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో కుటుంబసభ్యులు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నియోజక వర్గ అభివృద్దే నా లక్ష్యం నియోజకవర్గానికి 4500 ఇల్లు మంజూరు చేయిస్తా.

### అధికారంలో ఉన్నప్పుడు పని చేయలేని దద్దమ్మలే పనికిమాలిన మాటలు మాట్లాడుతారు.

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

పినపాక ప్రభాతవార్త

నీయోజవర్గ అభివృద్దే లక్ష్యంగాంగా కృషి చేస్తానని, ప్రతి గ్రామపంచాయతీలో మోలిక వసతులు కల్పించి గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని అమరారం గ్రామ పంచాయతీలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు గ్రామస్తులు తిలకం దిద్ది,హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు.గ్రామ పంచాయతీలో 20 లక్షల వెచ్చించి నిర్మించిన సిసి రోడ్లను అయన ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



సమీక్ష సమావేశంలో ఆయన గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో కలిసి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా శాఖల వారీగా తమ పనుల పురోగతిని వివరించిన అధికారులను పెండింగ్ పనుల జాప్యానికి గల కారణాలను వివరించారు. ప్రధానంగా కొత్తూరు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ శుభ్రం చేయడం లేదని,గేట్ వాల్ ల నిర్మాణం జరగలేదని స్థానికులు ఆరోపించారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధిదారులు మధ్యవర్తులను దళారులను ఆశ్రయించవద్దన్నారు.ఎవరైనా పథకాల పేరు చెప్పి డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇల్లు మంజూరు వస్తున్నాయని,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో అదనంగా మరో 1000 ఇల్లు మంజూరుకు ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు మంజూరు చేస్తామని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇల్లు దెబ్బతిన్న వారికి మొదటి ప్రాధాన్యతలో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ళను ప్రారంభించినట్లు తెలిపారు.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తూ, త్వరలోనే సన్న బియ్యం పంపిణీ సైతం సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు ఉద్యోగాలు ఇచ్చామని,నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక భృతిని కల్పిస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి,సక్షేమం తనకు రెండు కళ్ళు అన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధిలో రాజీ పడబోనన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయడం చేతకాలేదని, ఇప్పుడు పనికిమాలిన మాటలు మాట్లాడుతూన్నరన్నారు.ఇలాంటి వారిని నియోజకవర్గం ప్రజలు చీదరించుకుంటూన్నారని, వారిని పట్టించుకోవసరం లేదన్నారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కట్టి, అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల పరిధిలోని 11 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజి వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,మండల ప్రత్యేక అధికారి తాతారావు, పంచాయతీరాజ్ డిఇ సత్యనారాయణ, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ కొమరం నాగయ్య,ఐకెపి ఎపిఎం జ్యోతి,పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారది 'వార్తా' పత్రిక

### - క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ కోరాశ్రీ యాదవ్



పాల్వంచ క్రైం, జనవరి 7 - ప్రభాతవార్త:

మారుమూల గ్రామాల్లోని ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు, మౌలిక వసతులను వార్తా కథనాలతో అధికారుల దృష్టికి తీసుకొచ్చి వారధిలా 'వార్తా' పత్రిక నిలుస్తుందని డాక్టర్ కోరాశ్రీ యాదవ్ అన్నారు. పాల్వంచ లలిత కాంప్లెక్స్ నటరాజ్ సెంటర్‌లోని కేఎస్‌పీ రోడ్‌లో ఉన్న కోరా ఆస్పత్రిలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, పత్రిక విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, వార్తా పాల్వంచ క్రైం విలేఖరి వలీ పాల్గొన్నారు.

## వార్తా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన లెంక రాము



పాల్వంచ క్రైం, జనవరి 7 - ప్రభాతవార్త:

వార్తా జాతీయ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పాల్వంచలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న ధనలక్ష్మీ జ్యుయలరీ అధినేత లెంక రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్తా పత్రికలో వస్తున్న కథనాలను ఆయన అభినందించారు. యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ క్రైం విలేఖరి వలీ పాల్గొన్నారు.

## ప్రతిరోజు మొక్కలు నాటడం అభినందనీయం

### - అభినందించిన ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం టౌన్, జనవరి 7 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... చిన్న వయసులోనే మొక్కల మీద మక్కువ పెంచుకొని పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తున్న చిన్నారిని చూసి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అడవుల శాతం పెంచాలని కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. మొక్కలు పర్యావరణానికి మేలు చేస్తాయని. మొక్కలు భూమి యొక్క ఉష్ణోగ్రతను తగ్గించడంలో, తేమను నిర్వహించడంలో మరియు ఇతర జంతువుల మనుగడకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడతాయని .మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ ఆహారం మరియు ఆక్సిజన్‌ను అందిస్తాయని అన్నారు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను ఆదర్శంగా తీసుకొని అందరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.




## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా ర్యాలీ.



దమ్మపేట రూరల్ ,జనవరి 7 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు యువత ముందుకు రావాలని , హెల్మెట్ లేకుండా రోడ్లపై వాహనాలు నడపరాదని తెలియజేస్తూ మంగళవారం పట్టణంలో ర్యాలీ జరిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో యస్.ఐ .సాయికిషోర్ రెడ్డి పర్యవేక్షణలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తో కలిసి ప్రధాన కూడలి వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. మైనర్ వ్యక్తులు వాహనాలు నడపరాదని ,వారికి వాహనం ఇచ్చిన యెడల వాహన యజమానులకు 25వేల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. హెల్మెట్ లు ధరించకుండా వాహనాలు నడపడం వలన దమ్మపేట పోలీసు స్టేషన్ పరిదిలో దాదాపుగా 22 రోడ్డు ప్రమాదాలు జరిగాయని ,దానిలో 8మంది హెల్మెట్ లేని కారణంగానే మృతి చెందారని పోలీసులు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ వాహనం నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు , రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండాలని తెలిపారు. వాహనానికి మరియు వాహన దారునికి కూడా పూర్తిగా భీమా సౌకర్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి ,ఉపాధ్యాయ సిబ్బంది ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిసీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట రూరల్ ,జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా జిసిసి సివిల్ సప్లై అమాలీలు తమ న్యాయమైన హక్కుల కోసం గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఇవ్వాల్సిన వేతన ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరములకు ఒకసారి రేట్లు పెంచాలి పిఎఫ్ సౌకర్యం కల్పించాలి పని భద్రత కల్పించాలి 2024 నుండి ఏరియల్ చెల్లించాలి హమాలీలు అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలి 60 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి జిసిసి కమిషనర్ హమాలీల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించి న్యాయం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర డిమాండ్ చేశారు.

## జాతీయ ఖోఖొఖో జట్టుకు ఎంపికైన జోగేంద్ర శ్రీరామ్‌కు సత్కారం

దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 7 ప్రభాతవార్త



: మండల పరిధిలోని గండులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జోగేంద్ర శ్రీరామ్ మహారాష్ట్రలోని కోలపూర్ లో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మస్తాన్ అలీ గ్రామ పెద్దల సమక్షంలో జోగేంద్ర శ్రీరామ్, తండ్రి పవన్ కుమార్ పాఠశాల పిడిని సాలువుతో సత్కరించి అభినందించారు. జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, చదువుతున్న పాఠశాలకు ,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే జారే ఆకాంక్షించారు. జోగేంద్ర శ్రీరామ్ కు పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ట్రావెలింగ్ బ్యాగును బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమ్మల శేషుబాబు, ఎర్ర వసంతరావు, జూపల్లి ఉపేంద్ర, కాసాని నాగప్రసాద్, మడకం రాజేష్, సున్నం రాంబాబు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది ప్రభుత్వ కళాశాల

**ఎలాంటి రుసుములు లేకుండా విద్యార్థులకు ఉచిత శిక్ష ణ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్**

*కారేపల్లి జనవరి 7 ప్రభాతవార్త*

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం సమకూరుస్తున్న సదుపాయాల కనుగుణంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది ప్రభుత్వ జూనియర్ కళాశాల మాత్రమేనని కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు. సింగరేణి మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు వివిధ గ్రామాల విద్యార్థులను ప్రవేశం కల్పించే క్రమంలో గత డిసెంబర్ మూడో తేదీ నుండి ప్రత్యేక అడ్మిషన్ డ్రైవర్ను కళాశాల సిబ్బంది నిర్వహించారు. దీని కనుగుణంగా గేట్ కారేపల్లి పేరుపల్లి కారేపల్లి పోచారం కామేపల్లి గోవింద్రాల పాఠశాలలను సందర్శించారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు ప్రత్యేక పవర్



ప్రజెంటేషన్ తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు తమ భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా ఎంసెట్ నీట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణతో పాటు స్టడీ అవర్స్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు బస్ సౌకర్యం హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్లో సాధారణ కోర్సులతోపాటు స్వతహాగా ఉపాధి అవకాశాలు కల్పించుకునే క్రమంలో వివిధ వృత్తి విద్యా కోర్సులను బోధిస్తూ ప్రాక్టికల్ గా ఆయా పరిశ్రమలకు తీసుకెళ్లి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు లభించే క్రమంలో విద్య వృత్తి విద్యా కోర్సులు ఉపయోగపడతాయన్నారు. ఉత్తమ ఫలితాల సాధన తో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను



అందించడమే లక్ష్యంగా అధ్యాపక సిబ్బంది కృషి చేస్తున్నట్టు తెలిపారు. కృషి పట్టుదల క్రమశిక్షణతో ఉన్నత స్థానం పొంద వచ్చునని కళాశాలలో గతంలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాలు సాధించడమే నిదర్శనం అన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులలో అత్యంత ప్రతిభాపాటవాలు ఉన్నాయని వాటికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మౌలిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు అధికంగా విద్యార్థులు ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సుధారాణి తమ్మిశెట్టి శ్రీనివాస్ దుర్గాప్రసాద్ కొండపల్లి శేషు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

**ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు మితిమీరిన వేగం ప్రమాదకరం మీపై ఆధారపడ్డ మీ కుటుంబాలను గుర్తుంచుకోవాలి వైరా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రవిచంద్ర**

*వైరా, జనవరి07,ప్రభాతవార్త:*

వైరా రవాణాశాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం యూనిట్ కారానయలయం, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర మంగళవారం కార్యాలయానికి వచ్చిన లెర్నర్స్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఫిట్‌నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్‌కు రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూలమలుపులు, క్రాస్ రోడ్ల వద్ద



ఇరుకు వంతెన మీద ఓవర్‌టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున, ఆయా సంర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట, హార్న్ మోగించడం అవసరమైతే ఒక్క క్షణం ఆగడం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్టు రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ హెల్మెట్ మీద ముందు వెనుక వైపున నన్ను ధరించు నిన్ను రక్షిస్తా అనే నినాదాన్ని రేడియం స్టిక్కర్స్‌తో అంటించి ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటుబెల్టు తప్పకుండా పెట్టుకోవాలని తెలియజేశారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు. అదేవిధంగా 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షార్హులు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ బడేసాహెబ్, ప్రసాద్, కృష్ణారావు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు, బ్రెడ్లు పంపిణీ



*వైరా, జనవరి07,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకున్న 25 మంది పేషెంట్స్‌కు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జన్మదిన కేక్‌ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణతో కలిసి కట్ చేశారు. ఈకార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, ట్రెజరర్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి, చిన్నా నాగేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో 6నెలల జైలుశిక్ష, రూ.3లక్షల జరిమాన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 07 :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జ్యూడీషిల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఓ చెక్‌బౌన్స్ కేసుకు సంబంధించి తుది తీర్పును వెల్లడించారు. ఇందులో భాగంగా చెక్ ఇచ్చిన వ్యక్తికి 6నెలల జైలుశిక్ష, రూ.3లక్షల జరిమాన విధించినట్లు తీర్పులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మణుగూరుకు చెందిన కంకటాల నాగవెంకటశ్రీనివాస్ 2020 సంవత్సరంలో బావికూనవరం గ్రామానికి చెందిన వహీద్‌మూర్తజాకు రూ.3లక్షల రుణం ఇచ్చాడు. అందుకుగాను ముర్తజా ఇచ్చిన చెక్కును శ్రీనివాస్ బ్యాంకులో జమచేయగా చెక్‌బౌన్స్ అయ్యింది. ఈ నేపథ్యంలో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. సాక్షాధారాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి మూర్తజాకు రూ.3లక్షల జరిమానాతో పాటు 6నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమాన సొత్తు రూ.3లక్షలు నెలవ్యవధిలో బాధితునికి చెల్లించని పక్షంలో మరో నెలకాలంపాటు అధనపు జైలుశిక్ష విధిస్తూ తీర్పులో పేర్కొన్నారు. ఫిర్యాదుదారుని తరుపున న్యాయవాదులు ఎస్వీ.రమణారెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, గురుకృష్ణలు వాదించారు.




# కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మండల వాసికి డాక్టరేట్ ప్రదానం..

*కారేపల్లి,జనవరి 7 ప్రభాతవార్త*



సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ శివారు గ్రామమైన సామ్యతండా కు చెందిన గుగులోత్ ధర్మ దస్లీ దంపతుల కుమారుడు గుగులోత్ రవి కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. సిబిఐటి ప్రొఫెసర్ స్వామిదాస్పర్యవేక్షణలో రిలయబుల్ డేటా అగ్రిగెషన్ స్కీమ్స్ ఫర్ ఐ. ఓ. టీ.నెట్ అనే అంశం పై రవి సమర్పించిన పరిశోదన పై ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులుసొసైటీ డైరెక్టర్ బానోత్ హిరలాల్ మాజీ జడ్పిటిసి వాంకుడోత్ జగన్, మాజీ ఎంపీటీసీ లూ బానోత్ రాంచందర్, ఆలోత్ ఈశ్వరినందరాజ్, మాజీ సర్పంచ్ లూ గుగులోత్ మంగ్లీ భగవాన్ దాస్,ఇస్లావత్ సుజాత,బన్సీలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ భీముడు, భిక్కులాల్,లావుడ్యాఈర్యనాయక్, బానోత్ రాందాస్,వాంకుడోత్ బాబా, భూక్యా సక్రియ, వాంకుడోత్ గాంధీ తదితరులు అభినందనలు తెలిపారు.

## సిఐటియు ధర్నాను జయప్రదం చేయండి

*కారేపల్లి,జనవరి 7 ప్రభాతవార్త*

తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాల జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఈనెల 10వ తారీఖున ఎమ్మెల్యే ఇండ్ల ముందు జరిగే ధర్నాకు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఆశాలకు18 వేల రు. ఫిక్స్ వేతనాన్ని ప్రకటించాలని,ఆశ వర్కర్ల ఇతర సమస్యలపై పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని స్పందింప చేయడంలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశంలో వాంకుడోత్ కమల,ఎల్లబోయిన రాధా,కళ్యాణి,కుమారి, సరస్వతి,పద్మ,సుజాత,అచ్చమ్మ,ఈసాల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



*వైరా, జనవరి07,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బాలయ్య వసుంధరదేవి దంపతుల సహకారంతో వైరా మండలం సోమవరం గ్రామంలో ఎస్సీకాలనీలోని 20 మంది నిరుపేద వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం గ్రామంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ సహకారంతో గతంలో లక్షన్నరకు పైగా వ్యయంతో కమ్యూనిటీ హాల్ గ్రంధాలయమును పర్మినెంట్ ప్రాజెక్ట్ క్రింద అందించారని, డయాబెటిస్ క్యాంప్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించామని అంగన్‌వాడీ కేంద్రానికి రూ.10వేలతో బీరువాను కూడా అందించామని తెలిపారు. 19 సంవత్సరాలుగా అనేక మదికి సేవలందిస్తూ వైరా క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందన్నారు. వైరా లయన్స్‌క్లబ్ నిరుపేదలను ఆదుకుంటూ సేవలు అందిస్తుందనివార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మతాల మధ్య ఓట్ల కోసం చిచ్చుపెట్టే బిజేపి నాయకులు

### - ప్రియాంకా గాంధీపై చేసిన వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పండి



*తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త*

దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన నెహ్రూ కుటుంబంపై బిజేపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైన చర్య అని, ఏ మాత్రం మహిళలపై గౌరవం ఉన్నా వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో 27 గ్రామ పంచాయితీలకు సంబంధించి 97 మంది లబ్ధిదారులకు రూ. 35 లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఢిల్లీలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజేపి అభ్యర్థి ప్రియాంకా గాంధీ బుగ్గలను అభివృద్ధితో పోల్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న బిజేపి మరోసారి నెహ్రూ కుటుంబంపై ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. మహిళలను కించపరచడం బిజేపికు అలవాటుగా మారిందని, భేటి బచావో.. భేటీ పడావో.. అనే నినాదం ఇదేనా ధ్వజమెత్తారు. మహిళలను ఎప్పుడు బిజేపి కామ దృష్టితోనే చూస్తుందని, ఏ మాత్రం మహిళలపై గౌరవం ఉన్నా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాగమయి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు, తల్లాడ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, దుండేటి వీరారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి నరసింహారావు, తూము వీరభద్రరావు, దిరిశాల నరసింహారావు, అడపా అనిల్ కుమార్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మల్లిఖార్జున్, గోవిందు శ్రీను, వేమిశెట్టి నాగన్న, గణేశుల రవి, ప్రభుత్వ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, పగడాల లచ్చిరెడ్డి, బండి బాలశౌరి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంకెళ్ళు వేసినప్పుడు మీ పరామర్శ ఏమైంది..?

**పదిహేను సంవత్సరాల్లో నియోజకవర్గానికి మీరు చేసిందేమిటి..?**

### - సండ్రను ప్రశ్నించిన ఎమ్మెల్యే రాగమయి

*తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త*



రైతులపై కపట ప్రేమ చూపించే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పదిహేను సంవత్సరాలు నియోజకవర్గంలో శాసనభ్యుడిగా పనిచేసి, రైతుల కోసం ఏం చేశారో ఆత్మసాక్షిను ప్రశ్నించుకోవాలని అన్నారు. ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్ళు వేసినప్పుడు తల్లాడ సొసైటీలో 743 రూపే కార్డులను చోరికి పాల్పడినప్పుడు మీ స్పందన ఏమైందని, ఆనాడు రైతులు మీకు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు వచ్చేది బీఆర్ఎస్ నాయకులేనని ఆరోపించారు. ప్రజాసమస్యల విషయంలో ప్రతిపక్ష పార్టీలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, కల్లబొల్లి ప్రచారాలతో లబ్ధి పొందాలని చూస్తే కార్యకర్తలు సహించబోరని, నియోజకవర్గంలో ప్రజల నుండి వస్తున్న ఆదరణ చేసి సండ్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సండ్రకు ఎమ్మెల్యే హితవు పలికారు.


## ఆలయ నిర్మాణానికి రూ50,వే లువిలువైన గ్రానైట్ వితరణ



*సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడవ లైనులో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శ్రీ వెంకట సాయి గ్రానైట్స్, ఖమ్మం వారు లంకెల వెంకటరామిరెడ్డి శ్రీమతి మంజుల కుమారులు చిరంజీవి స్నేహిత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి మరియు సోదరులు లంకెల సుదర్శన్ రెడ్డి భార్య స్రవంతి చిరంజీవి రిషిత్ రెడ్డి తల్లిదండ్రులు గురువారెడ్డి భార్య జయమ్మ సోదరుడు అచ్చిరెడ్డి భార్య సరిత చిరంజీవి నవ్యశ్రీ కుటుంబ సభ్యులు దేవాలయ నిర్మాణంలో దాదాపు 50 వేల రూపాయలు పైగా విలువ చేసే 250 అడుగులు గ్రానైట్ మంగళవారం కమిటీ వారికి అందజేశారు.వారిని వారి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ దేవాలయ విగ్రహ ప్రతిష్ట అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ నిర్మాణ పర్యవేక్షకులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, శ్రీ రాగాల చంద్రారెడ్డి ఆలయ శాశ్వత చైర్మన్, శ్రీ సోమిశెట్టి శ్రీధర్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, రాగల రమేష్ రెడ్డి ట్రెజరర్ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి శేష వస్త్రంతో దాతలను సత్కరించారు. రూ 10,116 లువిరాళం ఇచ్చిన డిసిసిబి డైరెక్టర్: సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ7వ వీధిలోని నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సతీమణి ఝాన్సీ రాణి అల్లుడు వడ్లపూడి నాగేశ్వరరావు సతీమణి మాలతి బెల్లంకొండ శ్రీనివాసరావు సరిత కుటుంబ సభ్యులు స్వామివారికి రూ 10,116 లు మంగళవారం విరాళంగా అందజేయటం జరిగింది. వారిని వారి కుటుంబ సభ్యు లనుశ్రీ వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని ఆలయ విగ్రహ ప్రతిష్ట ట్రస్టు అధ్యక్షుడువందనపు సత్యనారాయణ ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ఆలయ శాశ్వత చైర్మన్ రాగాల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరరావు కోశాధికారి రమేష్ రెడ్డిలు పై దాతలకు స్వామివారి శేషవ వస్త్రాలతో కమిటీ వారు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## కోడిపందాలు, పేకాట నిందితులకు పోలీసులు కౌన్సిలింగ్



*సత్తుపల్లి జనవరి 7 ప్రభాత వా ర్త*

సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గత మూడు సంవత్సరాల నుండి పేకాట మరియు కోడిపందాల కేసులలో ఉన్న నిందితులను ,కోడి కత్తులు తయారు చేయు మరియు కోడికత్తులు కట్టేవారిని అలాగే పేకాట రాయుళ్ల కు మంగళవారం పోలీస్ స్టేషన్లో సీఐటీ కిరణ్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. కోడిపందాలు పేకాట కోడి కత్తులు తయారు చేయటం లాంటిమొత్తం 25 మందిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే సంక్రాంతి పండుగ ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. మరియు వారు మళ్లీ భవిష్యత్తులో పాల్గొనకుండా వారిని సత్తుపల్లి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి ఒక లక్ష రూపాయలకు బైండోవర్ చేయనైనది సీఐ కిరణ్ తెలిపారు. మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి ఆర్గనైజ్డ్ గా కోడిపందాలు కానీ మరియు పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట మరి కోడిపందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ, లేదా సత్తుపల్లి ఇన్స్పెక్టర్ గారి ఫోన్ నెంబర్ 87126 59167 కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐటి కిరణ్ తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వేమన పద్యాలు విలువలు పెంపొందిస్తాయి. .. విశ్వశాంతి లో వేమనపద్య పోటీలు.



*సత్తుపల్లి జనవరి 7 ప్రభాతవార్త*

వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలు, మాతృభాష పట్ల మమకారాన్ని , జ్ఞాపకశక్తిని పొందిస్తాయని సత్తుపల్లి మండలం విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతిని పరిష్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 100 పాఠశాలలను వేమన పద్య పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలకు విశ్వశాంతి విద్యాలయం ఎంపిక కాగా మంగళవారం విశ్వశాంతి లో పద్య పోటీలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ రాజేశ్వరరావు విజేతలకు మెడల్స్ ,ప్రశంసా పత్రాలు , వేమన పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించేందుకు , భాషా సామర్థ్యాల సాధనకు వేమన శతకం చక్కని పరిష్కార మార్గం అన్నారు. బాల్యం నుంచి మాతృ భాషలో చదవటం ,రాయటం నేర్చుకోవాలని విద్యార్థులకు రాజేశ్వరరావు సూచించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన బ్రిటిష్ అధికారి సి. పి .బ్రౌన్ సులభంగా ఉండే వేమన పద్యాలను సమాజానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. తెలుగు భాష నేర్చుకునే వారికి వేమన పద్యాలు ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ నీ కలిసిన ఏఐటీయూసీ నేతలు




*సత్తుపల్లి జనవరి 7 ప్రభాత వార్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లోని ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీనివాసరావును ఏఐటీయూసీ బ్రాంచ్ మరియు పిట్ నాయకులు మంగళవారం కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. సత్తుపల్లి జేవిఆర్ఓ సిపి లో హెచ్ ఇ ఎం ఎం అయినటువంటి డంపర్స్, డోజర్స్, షావెల్స్, వాటర్ ట్యాంకర్స్, డ్రిల్, మరియు మోటార్ గ్రేడర్స్ కి ఉన్న సమస్యలను శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాశరావు, ట్రెజరర్ దమ్మాలపాటి నరసింహారావు, పిట్ కార్యదర్శి జి నరసింహారావు, వినయ్, వీరభద్రు, సుధాకర్, ఉపేంద్ర చారి, బి శ్రీనివాస్, సురేష్, కోటి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జ్యువెలర్స్ ను సందర్శించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి జనవరి 7 ప్రభాత్ వార్త

సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ నేత స్వర్గీయ గుడిమెట్ల భాస్కరరావు కుమారులు గుడిమెట్ల సర్వేశ్వరరావు గుప్తా తులసి ప్రసాద్ గుప్తాలు నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి జువెలర్స్ షాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మంగళవారం సందర్శించారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన నూతన అంగులతో ఏర్పాటు చేసిసుందరంగా తీర్చి దిద్ది ప్రారంభించిన గాయత్రి జ్యువెలర్స్ షాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సందర్శించి వ్యాపారం దినది నా బి అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. గాయత్రి జ్యాయలర్ షాప్ కి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందును షాపు యజమానులు గుడిమెట్ల సర్వేశ్వరరావు గుప్తా గుడిమెట్ల తులసి ప్రసాద్ గుప్తులు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటా - ఎమ్మెల్యే రాగమయి



తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త

సుందరయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అన్నారుగూడెం గ్రామ పంచాయితీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఆ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, నాయకులు మారెళ్ళ మల్లిఖార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, అడపా అనిల్ చౌదరి ఉన్నారు.

## హమాలీ కూలీల వేతనాలు పెంపు




తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త

తల్లాడ మండల కేంద్రంలో పనిచేస్తున్న ప్రత్తి, మిర్చి కార్మికుల వేతనాలు గతంలో ఇస్తున్న వేతనాల కంటే 11% పెంచుకోవడం జరిగిందని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, టియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా తెలిపారు. మంగళవారం పత్తి వ్యాపార యాజమాన్య ప్రతినిధులు, హమాలీ సంఘం ప్రతినిధులకు మధ్య వేతనాలపైన జరిగిన చర్చల్లో 11 శాతానికి ఇరువర్గాల ప్రతినిధులు అంగీకరించడం జరిగిందని ఈ వేతన ఒప్పందం రానున్న రెండు సంవత్సరాల వరకు ఉంటుందని, పెరిగిన వేతనాలు ఈ రోజు నుంచి అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, మైలారపు కృష్ణారావు, తోట మురళి, కోడూరు నాగేశ్వరరావు, నంబూరి నరేష్, తోట శ్రీను, కటిక వెంకటేశ్వరరావు, చాపల నరసింహారావు, పటాన్ నాగుల్‌మీరా, గార్లపాటి నాగేశ్వరరావు, నల్గొండ వెంకన్న, దుగ్గిదేవర రాఘవరావు, చాపల రామకృష్ణ, దాసరి కృష్ణారావు, రాఘవరావు, రంగయ్య, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల సర్వేను తనిఖీచేసిన ఎంపీడీవో



కూసుమంచి, జనవరి 7 (ప్రభాతవార్త) :

మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే ముమ్మరంగా సాగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఇంకా గ్రామాలలో ఎవరైనా అందుబాటులో లేకుండా వేరే గ్రామాలలో నివసించేవారు ఉంటే వారి సంబంధీకులకు తెలియజేసి వారు గ్రామానికి వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే త్వరగా అయిపోతే ప్రభుత్వానికి నివేదిక అందించాలని తెలిపారు. ఇప్పటికే సర్వే 90శాతం పైబడి అయిపోయిందని అక్కడక్కడ ఒకరు, ఇద్దరు మిగిలిపోయారని, వారి వివరాలుకూడా సాధ్యమైనంత త్వరగా తీసుకుని పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఉన్నారు.

## ప్రజా ఉద్యమాలను బలపర్చండి



కూసుమంచి, జనవరి 7 (ప్రభాతవార్త) :

కష్టజీవుల శ్రమదోచుకుంటున్న దోపిడీదారులపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, శ్రమజీవుల తరఫున నిత్యంప్రజాపోరాటాలు నిర్మిస్తున్న సీపీఎంను ఆదరించాలని మండలపార్టీ కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సీపీఎం ఫండ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటత్యాగాలను వారసత్వంగా తీసుకుని కొనసాగుతున్న పార్టీ సీపీఎం అని అన్నారు. ప్రైవేటీకరణ ముసుగులో మూడు దశాబ్దాలుగా దేశ సంపదను కార్పొరేట్ దోపిడీ గద్దలకు దోచిపెడుతున్న కేంద్రపాలకులపై రాజీలేని పోరాటాలు, 17సార్వత్రిక సమ్మెలు నిర్వహించిన చరిత్ర తమ పార్టీకి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరుగ్యారెంటీల అమలు అనే మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలుచేసేవరకు నిరంతరం పోరాడుతూనే ఉంటామని అన్నారు. జిల్లాలో నిరుపేదలకోసం 6కేంద్రాలలో ప్రతినెల వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న తమకు ఇచ్చే ప్రతిరూపాయి ప్రజాపోరాటలకే వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యానాయక్, మండలకమిటీ సభ్యులు వెంగళరావు పాల్గొన్నారు.

## మత్స్య రైతులు శాస్త్రీయ పద్ధతులను అలవర్చుకోవాలి

నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

మారుతున్న కాలానుగుణంగా మత్స్య రైతులు శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి మత్స్యరంగం అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా ఆర్థికాభివృద్ధిలో మత్స్యరంగం ఎంతో కీలకమైందని ఆయన చెప్పారు. మంగళవారం బైరవునిపల్లి గ్రామం నందు ఐసిఆర్-సిఐఎఫ్ఏ, ఆర్ఆర్‌సి విజయవాడ వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ విధానంలో మంచి నీటి చేపల పెంపకం పై చేపల పెంపకందారులకు శిక్షణా కార్యమక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణా శిభిరంలో మత్స్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ చంద్రశేఖర్, సీనియర్ సైంటిస్ట్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ చేపల చెరువుల తయారీ విధానం, శాస్త్రీయ విధానంలో చేపల పెంపకం, తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించి చెప్పారు. అలాగే, మత్స్య పెంపకందారులకు ఉపయోగపడే వలలు, చేపల మందులు, కోడి పిల్లలు, అగ్రికల్చర్ లైమ్, బ్లీచింగ్ వంటివి ఉచితంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో మత్స్య సైంటిస్ట్ డాక్టర్ అజిత్‌కేశవ్‌చౌదరి, చేపల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు పెద్దపాక రాందాస్, ప్రధాన కార్యదర్శి పెద్దపాక వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు పెద్దపాక వెంకటేశ్వరరావు, పెద్దపాక మదారు, కార్యదర్శి పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక మైసూలు, పెద్దపాక ముత్తయ్య, పెద్దపాక రాములు, జక్కరయ్య, మత్స్య సాగు రైతులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని బిజేపి ధర్నా



నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిజేపి పార్టీ, బిజేపి ఓబిసి మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, తగినని నిధులు కేటాయించి చట్టబద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతిరావ్‌పూలే బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని, బిసి సంక్షేమానికి ఏడాదికి రూ.20వేల కోట్లు చొప్పున అయిదేళ్ళల్లో రూ.లక్ష కోట్లు కేటాయించాలని, ఎంబిసి కులాల అభివృద్దిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఎంబిసి సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రాలలో ప్రొఫెసర్ జయశంకర్ బిసి ఐక్యత భవనాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బిసిలకు ఒక కొత్త గురుకులం, ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు నినాధాలు చేసారు. అనంతరం, నేలకొండపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్‌కు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజేపి, ఓబిసి మోర్చా నాయకులు బాజా రామకృష్ణ, గెల్లా సాయి, కందరబోయిన గోపి, తోగాటి నాగాచారీ, పురాణం దివాకర్, ఇస్లావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:



రైతును రాజును చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. పదేళ్ళ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, రైతులను, నిరుద్యోగులను, మహిళలను, ప్రజలను బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం నేలకొండపల్లి నందు విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేయడం హస్యాస్పదంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హమీలలో భాగంగా రూ.2లక్షల రుణమాఫీ చేసిందని, మహిళలకు ఫ్రీబస్ సౌకర్యం, గ్యాస్ పథకంతో పాటు పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని ఆయన చెప్పారు. ఏడాది కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో రైతులకు రూ.73వేల కోట్లు మంజూర్ చేసిందని, రైతుల సన్నవడ్లకు క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇచ్చి ఆదుకుందని ఆయన చెప్పారు. రైతులకు అన్ని విధాల ఆదుకుంది కాంగ్రేస్ ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తున్న మేలు చూసి బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక ధర్నాలు చేస్తోందని ఆయన అన్నారు.



# ఎర్రుపాలెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## మండలంలో సీసీ రోడ్లు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



ఎర్రుపాలెం, జనవరి 7, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. మీనవోలు గ్రామంలో రూ. 21లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు, పెగళ్లపాడులో రూ. 8.80లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామానికి వచ్చిన భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రుపాలెంలో రూ.18కోట్లతో చేపట్టనున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించారు. అలాగే ఎర్రుపాలెంలో రూ. 30.60లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, తెల్లపాలెం గ్రామంలో రూ. 9.80లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కండ్రిక గ్రామంలో రూ. ఏడులక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని భట్టి విక్రమార్క ప్రారంభించారు. వెంకటాపురం గ్రామంలో రూ. 15.50లక్షలు, నారాయణపురం గ్రామంలో రూ. 9.75లక్షలు, సత్యనారాయణపురం గ్రామంలో రూ. 9లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నారాయణపురం గ్రామంలో పల్లెదవాఖానాను ప్రారంభించి వైద్యసిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సత్యనారాయణపురం గ్రామంలో వెంకటాపురం-గట్లగౌరారం గ్రామాల మధ్య రూ. కోటితో నిర్మాణం చేయనున్న ఆర్అండ్‌బీ రోడ్డు పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం జమలాపురం గ్రామానికి వచ్చిన భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో రూ. 19.50లక్షలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులకు అలాగే అర్బన్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. జమలాపురం అర్బన్ పార్కులో ఏగిసా మొక్కను నాటారు. అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అడవిలో లభించే వివిధ రకాల మొక్కల విత్తనాలు, శాఖాహారి జంతువుల కోసం పెంచుతున్న గడ్డికి సంబంధించిన విత్తనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీమా నాయక్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ద్ విక్రమ్‌సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్‌డీవో మంజుల, మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం జనవరి 7, ప్రభాత వార్త:



సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరిపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## -ఐటిడిప పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేయుచున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి తమ యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళ వారం ఐటీడీఏ కార్యాలయంలోని విభాగాలను పూర్తిస్థాయిలో తిరిగి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడానికి, ముఖ్యంగా విద్యా, వైద్యం గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. కార్యాలయానికి వివిధ పనులపై గిరిజనులు ప్రతిరోజూ వస్తున్నందున కార్యాలయం అధికారులు సిబ్బంది వారికి కావలసిన పనులు సకాలంలో చేసి పెట్టాలని, గిరిజనుల పనుల విషయంలో మాత్రం అశ్రద్ధ చేయవద్దని మరియు గిరిజనులు ఐటీడీఏ కార్యాలయం దగ్గర పనుల నిమిత్తం సమయం వృధా చేయకుండా చూడాలని అన్నారు. ప్రతిరోజు వారి విభాగంలోని గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని సామానులు ఏమైనా ఉంటే పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రతి కార్యాలయం గదులు చూపరులకు కనువిందు చేసేలా అందంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివిధ విభాగాలకు వచ్చే గిరిజనులకు మర్యాదపూర్వకంగా పలకరించి వారికి కావలసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఐటీడీఏలోని ప్రతి విభాగమును పరిశీలించి గిరిజన సంక్షేమానికి మరియు గిరిజనుల కొరకు సిబ్బంది చేస్తున్న పనులను సంబంధిత అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకుని, కార్యాలయంకు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన గిరిజనులకు కావాల్సిన పనులు చేసి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈ-కార్ రేసులో ఏ2గా కలెక్టర్ కె.అరవింద్‌కుమార్

## కేసు నమోదు

## హెచ్‌ఎండిఏ నుంచి 55 కోట్లు నిధుల మళ్లింపు

## ఏసిబి ఈడి విచారణ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఫార్ములా-ఈ కార్ రేసులో రెండవ ముద్దాయిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చు బిగుస్తుంది. ఈయన ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా కూడా పనిచేయడంతో ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లోను సామాన్య ప్రజానికంలోనూ చర్చనీయాంశమవుతోంది. 2002 నుంచి 2004 వరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆయన ప్రతి విషయంలో వివాదస్పదుడుగా వ్యవహరించేవారు. ఆయన వ్యవహార శైలి ఆయన తీసుకున్న నిర్ణయాలు వివాదస్పదంగా ఉండేవి. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నేతలతో అంటగాకడం వారికి నేతల మాటలను లక్ష్మణరేఖగా భావించి పనిచేసేవారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో హెచ్‌ఎండిఏలో హైద్రాబాద్ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ కేసులో ఆనాటి పురపాలక శాఖ మంత్రిని ఏసిబి ఏ1గా చేర్చగా, ఏ2గా అరవింద్‌కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కార్ రేసు వ్యవహారంలో 55కోట్లు విదేశి కంపెనీకి చెల్లించారని నియమనిబంధనలు పాటించలేదనే ప్రధానమైన ఆరోపణ. ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ తన పరిధిని దాటి వ్యవహరించారని అవినితి నిరోధకశాఖ కేసు నమోదు చేసింది. ఏ1గా ఉన్న కేటీఆర్ వేసిన క్యాష్ ఫిటిషన్‌ను సోమవారం హైకోర్టు కొట్టివేయడంతో అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. 2002 నుంచి 2004 వరకు ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఈయనపై తీసుకున్న పలు నిర్ణయాలపై ప్రజాప్రతినిధులు ఫిర్యాదులు చేయడంతో ఇతన్ని



అప్పట్లో బదిలి చేసింది. హైద్రాబాద్‌లో కార్‌రేసుకు సంబంధించి ఉల్లంఘనలు జరిగాయని నిర్వహణ సంస్థకు విదేశి కరెన్సీ రూపంలో ఒప్పందానికి ముందే చెల్లించారని ఇది నిబంధనలకు విరుద్ధమని ఏసిబి ప్రధానంగా ఆరోపిస్తుంది. అవినితి నిరోదక శాఖతో పాటు ఈడి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపిస్తుండటంతో అరవింద్‌కుమార్ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ సంఘటనలో కీలకపాత్ర ఆయనే పోషించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అరవింద్‌కుమార్‌ను మంగళవారం స్వయంగా హాజరుకావాలని ఏసిబి కోరటంతో వివిధ వర్గాల్లో చర్చనీయాంశమైంది. విదేశి సంస్థకు నిధులను హైద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ హెచ్‌ఎండిఏ నుంచి చెల్లించటం ఆ శాఖకు ఈయన ఉన్నతాధికారిగా వ్యవహరించడంతో ఈయనపై రాష్ట్ర ప్రభుత్వం కేసు నమోదు చేసి విచారణ జరిపిస్తోంది.

# 'భూమాత'కు ముందే పూర్తి నివేదికలు సమర్పించాలి

## - మాడ్యూల్‌లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:

భూమాత మాడ్యూల్ అమలుకు ముందే మాడ్యూల్లో సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు పై నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలకు ముందు మాడ్యూల్లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమాత మాడ్యూల్ అమలు లో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తాసిల్దారులు లిఖితపూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు, సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ చట్టం, కొత్త చట్టంపై తాసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్, రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లు ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్‌పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్‌లు దుయ్యబట్టారు. మంగళవారం మండలంలోని లింగాలపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలందరికి ఏడాదికి రూ.12వేల జీవనభృతి ఇవ్వాలని, రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకే అప్పారావు, కాక రమేష్, సత్యం, ముత్యాలరావు, పండూరి వీరబాబు, జయ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు



దమ్మపేట, జనవరి 7 ప్రభాతవార్త:
సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందాలు నిర్వహించినా, పేకాట ఆడిన చర్యలు తప్పవని ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక స్టేషన్‌లో మండలంలోని గత మూడేళ్ళలో పలు కోడిపందాల కేసులో నిందితులుగా ఉన్న, కోడి కత్తులు తయారు చేసే వారికి, కట్టే వారికి, పేకాట రాయళ్ళకు ఇలా దాదాపు 80 మందికి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారిని మండల మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కోడిపందాల కేసులో నిందితులకు, పేకాట రాయుళ్ళకు పేట పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్



అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:
గత మూడేళ్ళ కాలంలో కోడిపందాల కేసులో నిందితులకు, పేకాట రాయుళ్ళకు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండుగ పురష్కరించుకొని దాదాపు 70 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం స్థానిక తహశీల్దార్ ముందు వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎటువంటి కోడిపందాలు కాని, పేకాట కాని నిర్వహించకూడదని ఎవరైనా వాటికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కడైనా పేకాట ఆడుతున్నా, కోడిపందాలు నిర్వహిస్తున్న అట్టి సమాచారాన్ని పోలీస్‌లకు తెలపాలని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది ఉన్నారు.

## చిలకలగండి ఆలయం వద్ద తుడుందెబ్బ నాయకుల ఆందోళన



అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:
మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ఆలయం వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. చిలకలగండి ఆలయ నూతన కమిటీ నియామకం విషయంలో గ్రామ సభ తీర్మానం లేకుండా కమిటీని ఎలా ఎన్నుకున్నారని వారు ప్రశ్నించారు. 1/70 యాక్ట్‌ని తుంగలో తొక్కుతూ నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వెంటనే నూతన కమిటీనిఇ రద్దు చేసి కొత్త కమిటీని ఆదివాసీలతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:ఎస్ఐ



అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:
ప్రతీ ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ యయాతి రాజు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురష్కరించుకొని మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో వాహన దారులకు ఎస్ఐ పలు సూచనలు చేశారు. వాహన దారులకు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ముఖ్యంగా బయటకు వెళ్ళేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్ళతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, మితిమీరిన వేగంతో పోవద్దని సూచించారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**



*ఖమ్మం, జనవరి 7, ప్రభాత వార్త :*

జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రధాన ఎజెండా

**పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*



రైతును రాజును చేయడమే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల 26 నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది. దాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ,మంత్రిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది, అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుందని ఆరోపించారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని, అది మరిచి కారు ,పువ్వు , పార్టీలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం 6000 కోట్లు వడ్డీ చెల్లిస్తోం దన్నారు . అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వీరితో పాటు డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహిళా,కిసాన్, ఓ బి సి ఎస్ సి సెల్ , మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా , ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా , జిల్ల ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజెడ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటయ్య,వాసిం,మహమూద్, సంపటం నరసింహరావు,ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్,జెర్రిపోతుల అంజనీ కుమార్,బచ్చలికూర నాగరాజు,బోయిన వేణు, అభిరామ్,ముజాహిద్దీన్,ఫరీద్ ఖాద్రి,చంద్రం,బెజ్జం గంగాధర్,సురేష్ నాయక్, జాని, బడేమియా,భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి,రమాదేవి,లక్ష్మి,భవాని,సమీరా,పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాములు,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కంప్యూటర్‌ల సరఫరాకు టెండర్‌ల ప్రక్రియ పూర్తి

*భద్రాచలం, ప్రభాతవార్త :*




గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్లో పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకోవడానికి కంప్యూటర్ లు సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే కంప్యూటర్ల టెండర్ ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లు సరఫరా చేయడానికి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబాబాద్, అదిలాబాద్ 11 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కంప్యూటర్ లు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన కంప్యూటర్ క్యాటలాగ్ ప్రకారము ఏసీఆర్ కంపెనీ 75 మరియు హెచ్ పి కంపెనీకి సంబంధించిన14 కంప్యూటర్లు మాత్రమే 20 ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నిబంధనలకు అతిక్రమించి వేరే కంపెనీల కంప్యూటర్లు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సీఎంఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, డి ఎం జి సి సి సమ్మయ్య, రమణ మూర్తి మరియు వివిధ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ కళాశాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రత్యేక అధికారి సీ.హెచ్.యాదగిరి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మిటియట్ బోర్డు కమీషనర్ నియమించబడిన ప్రత్యేకాధికారి కళాశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో సమావేశం నిర్వహించి జరిగిన పాఠ్యాంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి జన్మనిచ్చిన తల్లిదండ్రులను రుణపడి ఉండి వారి ఆంకాంక్షలను నెరవేర్చే విధంగా ఉన్నతమైన విద్యను అభ్యసించి జీవితంలో సుస్థిర స్థానంలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు తమ తమ గమ్యాలను ఇప్పుడే నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని గురువులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా క్రమశిక్షణతో మెలిగి విద్యనభ్యసించాలని ఆయన సూచించారు. అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఏ.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణపై గురుదేవ్ విద్యాలయంలో అవగాహన

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో హై స్కూల్ విద్యార్థినులకు డా. పూజ (బి.హెచ్. ఎం.ఎస ఆయుషి హోమియో), డా.హారిక ( సి.ఎ.ఎస్)లచే మంగళవారం ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పౌష్టికాహారం తీసుకోవడం గురించి, వ్యక్తిగత పరిశుభ్రత కు తీసుకోవలసిన జాగ్రత్తలు, పీరియడ్స్ సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అని, సరియైన మంచినీరు తాగకపోవడం వల్ల ఏర్పడే సమస్యలు, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల భవిష్యత్ లో వచ్చే అనర్థాలు ఎంతో వివరంగా తెలియజేశారు. విద్యార్థినులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు హెచ్. జి. వి. ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చి పిల్లలకు ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చరమాంకంలో సస్పెన్షన్ వేటా..

## ఏడు దశాబ్దాల మార్క్సిస్ట్ నేతపై చర్చ లా.. ..

## ఆరేళ్లుగా సభ్యత్వమే లేని నాయకుని పై వేటు ఎలా?

## సిపిఎం నుండి ఉమ్మినేని బహిష్కరణ వేటు ప్రకటనతో వెలువెత్తుతున్న విమర్శలు

**మధిర జనవరి 7 ప్రభాతవార్త**

మధిర ప్రాంతం అంటేనే కమ్యూనిస్టు ల కంచుకోటగా బాసిల్లిన ఉద్యమాల పురిటిగడ్డ. అలాంటి ఈ ప్రాంతంలో ఎందరో తమ యవ్వనాన్ని ఉద్యమాల బాటన అడుగులు వేస్తూ ప్రజా పోరాటంలో నిస్వార్థ జీవితాన్ని గడిపి ఆర్థికంగా త్యాగాలు చేసిన చరిత్రను పుటల్లో రాసుకున్నారు. అలాంటి వారిలో బోనకల్ మండ్నల గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని కోటయ్య పేరు అంటేనే ఓ నిజాయితీకి మార్క్సిస్ట్ భావజాలానికి నిలువెత్తు నిదర్శనం.. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈయన సుదీర్ఘకాలం డిసిసిబి ఉపాధ్యక్షుడిగా డైరెక్టర్ గా రైతాంగ సమస్యలపై మమేకమై పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన నాయకుడు ప్రజాప్రతినిధి. ఎలమంచిలి, బోడెపూడి, కేఎల్, కట్ట వెంకట నరసయ్య లాంటి వారితో అడుగేసి వారి సహచర్యంతో ముందుకు సాగిన ఈయన వృద్ధాప్యంతో గడిచిన కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నాడు. సిపిఎంకి సానుభూతి పరుడుగా ఉంటూనే అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించి తన వంతు పాత్రను పోషిస్తూ క్రియాశీలక కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. 85 ఏళ్ల వయసులో కమ్యూనిస్టుగానే తన జీవితాన్ని ముగించాలని తపనతో ఉన్న కరుడుగట్టిన కామ్రేడ్కు ఆ పార్టీ బహిష్కరణ వేటును బహుమానంగా ప్రకటించింది. ఇటీవల బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో అభివృద్ధి పనులకు సంబంధించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆ ప్రాంతానికి చెందిన అన్ని పార్టీల



నాయకులను సీనియర్ ప్రజాప్రతినిధులను పిలిచి వేదికను పంచుకునే అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఉమ్మినేని కోటయ్య ద్వారా ఈ ప్రాంతానికి అవసరమైన అభివృద్ధి పనుల విషయమై ప్రత్యేకంగా మైక్ ను అందజేసి వెల్లడించాలని కోరడంతో ఓ ప్రజా ప్రతినిధిగా రైతు పక్షపాతిగా తన జీవితాన్ని ధారబోసిన కోటయ్య తనదైన శైలిలో ఇచ్చిన అభివృద్ధి అంశాల లిస్టుకు సానుకూల సమ్మతి అదే వేదికపై డిప్యూటీ సీఎం వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు కూడా హాజరు కావడం గమనించాల్సి న అంశం. అయితే పార్టీ కార్యక్ర మాల్లో కానీ పార్టీ ప్రజా సంఘాల కమిటీలలో కానీ ఆరేళ్లుగా ఎటువంటి బాధ్యతలు నిర్వహి ంచని, ప్రత్యేకించి సభ్యత్వమే లేని ఉమ్మనేని కోటయ్య గడిచిన సొసైటీ ఎన్నికల నుండి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, పార్టీకి శత్రువర్గంతో కలిసి పని చేస్తున్నారన్న ఆరోపణ తో మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు బోనకల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల విస్తృతస్థాయి సమావేశంలో ప్రకటించడం సిపిఎం పార్టీ వర్గాల్లో ప్రత్యేకించి సీనియర్ కామ్రేడ్లలో కొంత అలజడికి గురిచేసిందని చెప్పవచ్చు. ప్రధానంగా కోటయ్య స్వగ్రామమైన గోవిందపురం (ఎల్) గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర బాధ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, ఆయన బంధువు మాదినేని వీరభద్రం కుటుంబాలకు సంబంధించి అంతర్గతంగా ఇతర నాయకులకు ఆ సామాజిక వర్గం లోని పార్టీ నాయకులకు అంతర్గత వైరుధ్యాలు కొనసాగుతున్నాయి అనేది జగమెరిగిన సత్యం. ఇదే క్రమంలో ఆ గ్రామంలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ సిపిఎం పార్టీ అనుకూల వ్యతిరేక వర్గాలే గ్రామంలో వర్గాలుగా ఆధిపత్యం కొనసాగించడం జరుగుతోంది అన్న వాదన ఎప్పటినుండో ఉంది. గతంలో కూడా సిపిఎం పార్టీ శాసనసభ్యులు గా ఉన్న కట్టవెంకట నరసయ్య పై కూడా మధిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నాటి సీఎం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక శాసనసభ్యునిగా పాల్గొన్న క్రమంలో అప్రస్తుతంగా జరిగిన ఓ సంఘటన ఆయన రాజకీయ జీవితానికి మచ్చ గా చేర్చుతూ పార్టీ నుండి బహిష్కరించిన సంఘటన తెలిసిందే. అదే క్రమంలో ప్రస్తుతం ఉమ్మినేని కోటయ్య అంశం కూడా పలువురు కట్ట వెంకట నరసయ్య సంఘటనతో పోల్చుతూ బహిష్కరణ అంశంపై చర్చించుకోవడం గమనార్హం. పార్టీలో పదవులనలంకరించి ఎన్నికల సమయంలో నట్టేట ముంచి పార్టీ అభ్యర్థుల ఓటమికి పరో క్షంగా పాలుపంచుకున్న ఎందరో నాయకులకు ఎర్రతివాసి వేసిన, వేస్తున్న కమ్యూ నిస్టులు నిస్వార్థ రాజకీయ నాయకులుగా ప్రజాప్రతి నిధులుగా పార్టీ కోసం పనిచేసిన వారిపట్ల వ్యవహరిస్తున్న తీరు ఒకింత బాధాక రంగానే చెప్పవచ్చు. బహిష్కరణ అంశం సిపిఎం పార్టీ అంతర్గత వ్యవహారం అయినప్పటికీ ఉమ్మినేని కోటయ్య లాంటి నాయకుడు కమ్యూనిస్టు ఉద్యమానికి ఆ పార్టీకి బ్రాండ్ గా ఉన్నారనేది యదార్థం. అలాంటి ఆయనకు గౌరవం దక్కించాల్సి న పరిస్థితుల్లో ఆయనపై వేసిన బహిష్కరణ వేటు ఇన్నేళ్ల ఆయన కృషికి త్యాగానికి ఆధిపత్యం పొరులో దక్కిన గౌరవమా అనేది పార్టీ అగ్ర నాయకులు ఆలోచిస్తే బాగుంటుందని కమ్యూనిస్టు కుటుంబాలు కోరుతున్నాయి.

## రైలుకింపడి వ్యక్తి ఆత్మహత్య

**రఘునాథపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :**

రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంకు చెందిన మరాటి యాదగిరి (56) అనే వ్యక్తి రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందేవాడని, మృతుడికి భార్య, పిల్లలు ఎవరు లేరని రామన్నగూడెం వాసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రి మర్చురికి తరలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు.

## కళాశాల విద్యార్థులకు మెడిటేషన్

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**

త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి పరీక్షలకు సిద్ధం చేసే దిశగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడిటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారా ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకుడు ఎం కుమార్ విద్యార్థులతో మెడిటేషన్ సాధన చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులకు చదివింది గుర్తుండాలంటే యోగా తప్పని అవసరంగా చేసుకోవాలన్నారు. హెల్ప్ కార్యక్రమంలో భాగంగా ఈ మెడిటేషన్ సాధన ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్‌గా వచ్చిన లెక్చెరర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

### -అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**

మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని, వసతి గృహాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్టేషన్‌ఘన్పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎస్సి బాలుర, బాలికల వసతిగృహాల నిర్వహణ తీరును స్వయంగా సందర్శించి పరిశీలించారు. వసతిగృహాల ఆవరణ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం భోజనశాలను సందర్శించారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదనంతరం సముద్రాల గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డ్‌ల నిర్వహణతీరును పరిశీలించి సక్రమంగా నిర్వహించాలన్నారు. నర్సరీని సందర్శించి మొక్కలకు సంబందించిన బ్యాగ్‌లను పరిశీలించి ఫిల్లింగ్ సరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ డి.ఈ., ఈ.ఎస్.ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు

**బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందిస్తున్నామని డిఎంఅండ్ హెచ్‌వో మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న వివిధ బ్లాక్‌లను



పరిశీలించి పేషెంట్‌లకు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని పేర్కొన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఆసుపత్రికి వైద్యులు సకాలంలో విధులకు హాజరుకావాలని, ఉదయం 9గంటల వరకు ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం కావాలని, ఆసుపత్రి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో మొదటికాన్పు జరిగే మహిళలకు సాధారణ ప్రసవం జరిగే విధంగా ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో మాత్రమే మొదటి కాన్పులో సిజేరియన్ చేయాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎహెచ్సి సూపరెంట్ డాక్టర్ శ్రీనివాస్, పిహెచ్సీ ఇంచార్జ్ డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

## కామన్‌స్కూల్ విధానాలతోనే సామాజికన్యాయం

### - ఎంఈఓ మడిపల్లి ఐలయ్య

**నర్మెట, జనవరి 7 ప్రభాతవార్త :**



కామన్‌స్కూల్ విధానాల అమలుతోనే సామాజిక న్యాయం జరుగుతుందని నర్మెట మండల విద్యాధికారి మడిపల్లి ఐలయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. మంగళవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ ంకోసం పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి టీపీటీఎఫ్ వినూత్నంగా కార్యాచరణ చేపడుతుందన్నారు. నిరంతరం విద్యారంగం సమస్యలపై ఉద్యమించే టీపీటీఎఫ్ భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయులకు దగ్గర అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్మెట జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నిమ్మ వాసుదేవరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగుండం కనకయ్య, బత్తిని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు దూడల రమేష్, కొయ్యడ శ్రీరాములు, ఉపాధ్యక్షులు కందుల నరహరి, మదూరి అంబదాస్, బి.రాజ్యలక్ష్మి, పీఎస్‌హెచ్ఎం లక్ష్మి, శౌరిల్లు, కల్పన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత

**చిల్పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ మనుమడు రిత్విక్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుడగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.50 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి మంగళవారం ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగురమేష్, మామిడాల లింగారెడ్డి, గడ్డమీది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

